జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | శనివారం 30 మే 2026 | సంపుటి : 01 | సంచిక : 156 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ‘కూటమి ప్రభుత్వం మహిళల్ని
# ఓటు బ్యాంకుగా కాదు



- విజన్ 2047 లక్ష్య సాధన శక్తిగా చూస్తోంది’
- మహిళలకు 33 శాతం సీట్లు కేటాయింపు ప్రకటన రాష్ట్రాభివృద్ధికి బ్లూ ప్రింట్ లాంటిదన్న మంత్రి
- మహానాడు వేదికగా వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ చేసిన ప్రకటన సామాజిక విప్లవానికి నాందిగా అభివర్ణించిన అనిత

హైదరాబాద్

ఎన్డీఏ కూటమి మహిళల్ని ఓటు బ్యాంకుగా కాకుండా విజన్ 2047 లక్ష్య సాధన శక్తిగా చూస్తోందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మహిళలకు 33 శాతం సీట్లు కేటాయింపు ప్రకటన రాష్ట్రాభివృద్ధికి బ్లూ ప్రింట్ లాంటిదని వ్యాఖ్యానించారు. ప్రతీ తెలుగుదేశం కార్యకర్త ఎంతోసెంటిమెంటుగా భావించే మహానాడు వేదికగా వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ చేసిన ప్రకటన సామాజిక విప్లవానికి నాందిగా మంత్రి అభివర్ణించారు. ఎన్టీఆర్ మహిళలకు ఆత్మగౌరవాన్ని కల్పించారని మంత్రి అనిత గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు మహిళలకు ఆర్థిక గౌరవం కల్పించారని కొనియాడారు. బిల్లుతో సంబంధం లేకుండా మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తామని తెలుగుదేశం ఓ ముందడుగు వేసిందని వివరించారు. ఇతర రాజకీయ పార్టీలు తెలుగుదేశం పార్టీని అనుసరించాలని హోంమంత్రి అనిత ఈ సందర్భంగా హితవు పలికారు. “కూటమి ప్రభుత్వం - మిగతా3లో



## క్వాడ్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదు

- చైనా విమర్శలకు భారత్ కౌంటర్
- క్వాడ్ కూటమి ఇండో పసిఫిక్‌లోని ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తుందన్న భారత్
- ఏ దేశానికి వ్యతిరేకంగా కాదని వెల్లడి
- క్వాడ్ కూటమిపై చైనా విమర్శలను తిప్పికొట్టిన ఇండియా
- ఇండో పసిఫిక్ ప్రజల ప్రయోజనాల కోసం క్వాడ్

## ప్రభుత్వ భవనాలపై సోలార్ ఏర్పాటు పనులు
# త్వరితగతిన చేపట్టాలి



- సీఎం చంద్రబాబు
- గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటుపై సమీక్ష నిర్వహించిన సీఎం
- 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేలా చర్యలు
- కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు, పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్లు వెల్లడించిన చంద్రబాబు

హైదరాబాద్

ఏపీలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటు చేసి ఆ మేరకు విద్యుత్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్-3లో భాగంగా సుమారు రూ. 22 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అదే విధంగా ప్రభుత్వ భవనాలపై సోలార్ ఏర్పాటు పనులు త్వరితగతిన చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆదేశించారు. మొత్తం 2,898 హాస్టళ్లు, స్కూళ్లలో నెట్ జీరో విధానంలో సోలారైజేషన్ జరగాలని చంద్రబాబు సూచించారు. - మిగతా3లో



## కేదారనాథ్‌లో వీఐపీ దర్శనాలకు చెక్

- ఇకపై ఎవరైనా రూ.1100 టికెట్ తీసుకుంటేనే ఎంట్రీ!
- కేదార్‌నాథ్‌లో ఇకపై రూ.1100 టికెట్
- వీఐపీ సంస్కృతికి చెక్ పెట్టేలా ఆలయ కమిటీ కీలక నిర్ణయం

## రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు
# ముహూర్తం ఫిక్స్

- జూన్ 1వ తేదీ నుంచి రెండో విడత ఇళ్లను ప్రారంభించనుంది.
- ఆ రోజే రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం.
- సెకండ్ ఫేజ్ కింద రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం
- తొలి విడతలో కేటాయించిన ఇళ్లల్లో లక్ష ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకోగా..
- జూన్ 1న గృహప్రవేశాలు చేయనున్నారు




హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ముహూర్తం ఫిక్స్ చేసింది. జూన్ 1వ తేదీ నుంచి రెండో విడత ఇళ్లను ప్రారంభించనుంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఆ రోజున ఆసిఫాబాద్ జిల్లా కెరమరి మండలం కొరారి గ్రామంలో రెండో విడత ఇళ్లను మంజూరు చేయనున్నారు. సెకండ్ ఫేజ్ కింద రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను మంజూరు చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన చాలామంది పేదలు రెండో విడత ఇళ్ల కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఎట్టకేలకు ప్రభుత్వం మంజూరు చేయనుండటంతో ఫుల్ ఖుషీ - మిగతా3లో




## హైదరాబాద్ పరిధిలో ఎంఐజీ, ఎల్ఐజీ ఫ్లాట్లు నిర్మించేందుకు
# సర్కార్ గ్రీన్‌సిగ్నల్

- జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఫ్లాట్ల నిర్మాణం పైలట్ ప్రాజెక్టు కింద 12వేల ఫ్లాట్ల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి
- ఎల్ఐజీ ఫ్లాట్లకు భూమి యూడీఎస్, రూ.5 లక్షల సబ్సిడీ

హైదరాబాద్

సొంతింటిలో నివసించాలనేది అనేక మంది పేదల కల. దీనిని సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టింది. ఇప్పటికే తొలివిడతతో చాలావరకు ఇళ్లు పూర్తయ్యి ప్రారంభోత్సవాలు చేసింది. అయితే రాజధాని - మిగతా3లో



## ప్రధాని మోదీకి తన ప్రభుత్వ మనుగడపై తప్ప, విద్యార్థుల భవిష్యత్‌పై శ్రద్ధ లేదు

- సీబీఎస్ఈ వివాదంపై ప్రధాని మోదీ మౌనం
- కేంద్ర విద్యాశాఖ మంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోని వైనం
- దీనిపై మండిపడిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

## దేశంలో నైరుతి రుతుపవనాలు

- ఈసారి సాధారణం కంటే తక్కువ వర్షాలు: ఐఎండీ
- ఈశాన్య ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం నమోదు
- మిగిలిన ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం ఉండొచ్చని అంచనా



## సెక్యులర్ ఓటు బ్యాంకును
# తొలగించే కుట్ర




- పీసీసీ చీఫ్ ఆరోపణ
- గాంధీభవన్‌లో సర్‌పై అవగాహన తరగతులు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ
- కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న సర్‌పై నాయకులకు అవగాహన
- బీజేపీపై విమర్శలు చేసిన పీసీసీ చీఫ్

హైదరాబాద్

సెక్యులర్ ఓటు బ్యాంకును తొలగించే కుట్ర జరుగుతోందని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న సర్‌పై పార్టీ నాయకులకు అవగాహన కల్పించేందుకు గాంధీభవన్‌లో పీసీసీ రాజకీయ వ్యవహారాలు, అడ్వైజరీ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. ఏఐసీసీ శిక్షణ విభాగం నుంచి - మిగతా3లో

## ‘రిజర్వ్ చేసిన తీర్పులు గరిష్ఠంగా 3నెలల్లోపు వెలువరించాలి’



- హైకోర్టుల్లో విచారణల జాప్యంపై సుప్రీం
- బెయిల్ దరఖాస్తులపై విచారణ పూర్తైన రోజే ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశం
- బెయిల్ లేదా శిక్ష నిలుపుదలకు సంబంధించిన ఉత్తర్వులను వెంటనే సంబంధిత జైలు అధికారులకు పంపాలన్న సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం

# క్వాడ్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదు

క్వాడ్ కూటమి ఏ దేశానికీ వ్యతిరేకం కాదని భారత్ స్పష్టం చేసింది. ఇండో– పసిఫిక్ ప్రాంతంలో అభివృద్ధి ఫలితాలను సాధించడంపై క్వాడ్ కూటమి దృష్టి సారించిందని పేర్కొంది. ఆచరణాత్మక కార్యక్రమాల ద్వారా కీలకమైన ప్రాంతీయ, ప్రపంచ సవాళ్లను పరిష్కరించడమే లక్ష్యంగా క్వాడ్ పనిచేస్తుందని తెలిపింది. వాతావరణ పరిరక్షణ, ఆరోగ్య సంరక్షణ, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో ఈ కూటమి అనేక కార్యక్రమాలను చేపట్టిందని స్పష్టం చేసింది. ఈ మేరకు వీక్లీ ప్రెస్ బ్రీఫింగ్‌లో భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వ్యాఖ్యానించారు. "క్వాడ్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలోని ప్రజల ప్రయోజనాల కోసం కలిసి ప్రాజెక్టులు చేయడమే క్వాడ్ గ్రూప్ లక్ష్యం. క్వాడ్ వాతావరణ పరిరక్షణ, ఆరోగ్యం, విపత్తుల నిర్వహణ, అనేక ఇతర రంగాల్లో ప్రాజెక్టులు, కార్యక్రమాలను చేపట్టింది. అందుకోసం క్వాడ్ కూటమి కార్యకలాపాలపై ఇటీవల విడుదల చేసిన ఉమ్మడి ప్రకటన, ఫ్యాక్ట్ షీట్‌ను ఓ సారి పరిశీలించాలి. క్వాడ్‌కు విస్తృతమైన అజెండా ఉంది. క్వాడ్ కూటమిలోని నాలుగు దేశాలతో పాటు ఆ ప్రాంతంలో తమతో కలిసి పనిచేస్తున్న దేశాల ప్రజలకు ప్రయోజనాలు అందించడమే క్వాడ్ లక్ష్యం." అని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. మూడో దేశాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రత్యేకంగా కూటమి కట్టడానికి, కూటముల మధ్య ఘర్షణలకు తాము వ్యతిరేకమని చైనా ఇటీవలే పేర్కొంది. క్వాడ్‌ను వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేసింది. ఈ క్రమంలో క్వాడ్ కూటమిపై ఇండియా వైఖరిని తాజాగా భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలియజే



శారు. క్వాడ్ కూటమిపై భారత్ వైఖరిని పునరుద్ఘాటించారు. పరోక్షంగా చైనా విమర్శలను తిప్పికొట్టారు. క్వాడ్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదని స్పష్టతనిచ్చారు.

### చైనాకు నాలుగు రోజుల క్రితమే భారత్ కౌంటర్

కాగా, చైనా వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ మంగళవారమే స్పందించింది. ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంత సమస్యలను పరిష్కరించడానికి క్వాడ్ ఏర్పడలేదని స్పష్టం చేసింది. ఈ నాలుగు దేశాల కూటమి చాలా కాలంగా పనిచేస్తోందని తెలిపింది. కొవిడ్–19 మహమ్మారి సమయంలో వ్యాక్సిన్‌లను అందించడానికే క్వాడ్ దేశాలు ఏకమయ్యాయని గుర్తు చేసింది. ఈ మేరకు క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం అనంతరం జరిగిన బ్రీఫింగ్‌లో ఎంఈఏ అదనపు కార్యదర్శి నాగరాజ్ నాయుడు వివరణ ఇచ్చారు.

### కాంగోకు భారత్ మానవతా సాయం

మరోవైపు బుండిబుగ్యో రకం ఎబోలా వైరస్ వ్యాప్తితో సతమతమవుతున్న కాంగోను ఆదుకునేందుకు భారత్ ముందుకొచ్చింది. ఈ వైరస్ వ్యాప్తిని ఎదుర్కోవడంలో సహాయపడటానికి భారత్ అధికారికంగా ఆఫ్రికాకు తన తొలి విడత అత్యవసర వైద్య సామగ్రిని పంపింది. ఆఫ్రికాకు మానవతా సాయాన్ని విజయవంతంగా పంపించామని ఎంఈఏ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. ఈ ప్రజారోగ్య సంక్షోభ సమయంలో ఆ ఖండానికి అండగా నిలబడటానికి దిల్లీ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.
"ఆఫ్రికాకు అత్యవసర వైద్య సామగ్రిని పంపాము. ఈ సామగ్రిని ఉగాండాలోని భారత హైకమిషనర్ అందజేశారు. ఆఫ్రికా ఖండంలోని ప్రజారోగ్య అత్యవసర పరిస్థితికి సంబంధించి మేము మా వంతుగా అన్ని విధాలుగా మరింత సహాయం చేయడానికి ఎదురుచూస్తున్నాం. " అని రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.

### భారత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఆఫ్రికా

అయితే బుధవారం అత్యవసర ఔషధ సరఫరాలు అందిన నేపథ్యంలో ఆఫ్రికా వ్యాధి నియంత్రణ, నివారణ కేంద్రాలు (ఆఫ్రికా సీడీసీ) భారత ప్రభుత్వానికి, దేశ పౌరులకు బహిరంగంగా కృతజ్ఞతలు తెలిపాయి. కాంగోలో ఎబోలా వ్యాప్తిని అడ్డుకునేందుకు భారత ప్రభుత్వం, ప్రజలు ఉదారతతో విరాళంగా ఇచ్చిన అత్యవసర ఔషధ సరఫరాలను స్వాగతిస్తున్నామని పేర్కొన్నాయి. ఆఫ్రికా పౌరుల ప్రాణాలను కాపాడటానికి, ఆరోగ్య భద్రత కోసం భారత ప్రభుత్వం అందిస్తున్న నిరంతర మద్దతు, నిబద్ధతకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఎక్స్‌లో పోస్ట్ పెట్టాయి.

## ప్రధాని మోదీకి తన ప్రభుత్వ మనుగడపై తప్ప,

# విద్యార్థుల భవిష్యత్‌పై శ్రద్ధ లేదు

సీబీఎస్ఈ వివాదంపై ప్రధాని మోదీ మౌనంగా ఉండడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శుక్రవారం తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని మౌనంగా ఉండడం, కేంద్ర విద్యాశాఖ మంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే, ఆయనకు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ కంటే, తన ప్రభుత్వ మనుగడే ముఖ్యమని అర్థమవుతోందని అన్నారు.
రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టి, దానికి సంబంధించిన మీడియా కథనాలను కూడా జత చేసి, వాటిని ప్రజలు అందరూ జాగ్రత్తగా చదవాలని కోరారు. సీబీఎస్ఈ 'ఓఎస్ఎం' కోసం జుజువీూ కంపెనీకి కాంట్రాక్ట్ ఇవ్వడంపై మొదటి రోజు నుంచే తాను స్వతంత్ర న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎందుకంటే దేశంలోని యువతకు అసలు నిజం తెలుసుకునే హక్కు ఉందన్నారు. "సీబీఎస్ఈ కంప్యూటర్ స్క్రీన్ ఆధారిత మార్కింగ్ (ఓఎస్ఎం) టెండర్ల కోసం మూడుసార్లు పిలిచింది. మొదటిసారి ఒక్కరు కూడా టెండర్ వేయలేదు. రెండోసారి సరైన అర్హత ఉన్నవారెవరూ రాలేదు. చివరకు, మూడోసారి జుజువీూ కంపెనీకి టెండర్ వచ్చేలా, అర్హతలను, నిబంధనలను, సాంకేతిక ప్రమాణాలను మార్చారు. స్కానింగ్ క్వాలిటీ (రిజల్యూషన్?) కూడా తగ్గించారు. రోబోటిక్ స్కానర్ ఉండాన్న నిబంధనను తీసేశారు. సీఎంఎంఐ సర్టిఫికేషన్ స్థాయిని లెవెల్? 5 నుంచి లెవల్? 3కి తగ్గించారు. జవాబు పత్రాల మూల్యాంకనంలో తప్పులు జరిగితే వేసే జరిమానాలను కూడా రద్దు చేశారు. భారతదేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీ అయిన టీసీఎస్ మూడో రౌండ్?లో అర్హత సాధించినప్పటికీ ఓడిపోయింది. కానీ గతంలో ఘోరమైన వైఫల్యాల రికార్డు ఉన్న జుజువీూ కంపెనీ మాత్రం టెండర్ దక్కించుకుంది. మరి ఈ రోజు సీబీఎస్?ఈ విద్యార్థులు దేని గురించి ఫిర్యాదు చేస్తున్నారు? సరిగ్గా స్కాన్ చేయని జవాబుపత్రాలు, పేజీలు కనిపించకపోవడం,



పనిచేయని ఎవాల్యుయేషన్? పోర్టల్ గురించే కదా!" అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు.

### దీనికి బాధ్యులు ఎవరు?

దేశవ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేయడానికి ముందు, కనీసం ఒకటి లేదా రెండేళ్లపాటు మరింత ప్రిపరేషన్ అవసరమని ఉపాధ్యాయులు సీబీఎస్?ఈని హెచ్చరించినప్పటికీ, తొందరపాటుతో దీనిని ముందుకు నెట్టారని రాహుల్? అన్నారు. "అందుకే నేను మళ్లీ అడుగుతున్నాను. జుజువీూ కంపెనీనే గెలవాలని ఎవరు అనుకున్నారు? ఆ కంపెనీ అర్హత సాధించేవరకు ఎవరు నిబంధనల స్థాయిని ఒక్కో మెట్టు తగ్గించారు? దీనిపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, సీబీఎస్?ఈ స్పందిస్తూ అంతా నిబంధనల ప్రకారమే జరిగిందని చెబుతున్నారు. ఇది సరైన సమాధానం కాదు. ఇది బాధ్యతారాహిత్యం. ఈ పనిని సరిగ్గా చేయగల ఉత్తమ కంపెనీకి నిజాయితీగా కాంట్రాక్ట్? ఇచ్చారా? లేదా? అనేది అసలు ప్రశ్న? " అని రాహుల్ గాంధీ నిలదీశారు.

### 18.5 లక్షల మంది పిల్లల భవిష్యత్ ఏమిటి?

నిబంధనలను పూర్తిగా మార్చేసిన తర్వాత మాత్రమే అర్హత సాధించిన ఒక కంపెనీ చేతికి 18.5 లక్షల మంది పిల్లల భవిష్యత్‌ను అప్పగించారని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రశ్నలు అడిగినందుకు నన్ను విమర్శిస్తున్న బీజేపీ మంత్రులకు నేను చెప్పేది ఒక్కటే. నేను మొదటి రోజు నుంచి స్వతంత్ర న్యాయ విచారణను డిమాండ్ చేస్తున్నాను. దీనిని కేవలం సీబీఎస్?ఈకే పరిమితం చేయకుండా, జుజువీూ కంపెనీకి ఇచ్చిన ప్రతి కాంట్రాక్ట్?పై విచారణ జరపాలి. మన యువతకు నిజం తెలియాలి. మోదీజీ సీబీఎస్?ఈ గందరగోళంపై మీ మౌనం, విద్యాశాఖ మంత్రిపై చర్యలు తీసుకోకపోవడం అనేది దేశానికి ఒక విషయాన్ని స్పష్టం చేస్తోంది. మీకు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యం కాదు, కేవలం మీ ప్రభుత్వం పడిపోకుండా చూసుకోవడమే ముఖ్యం."

### ఆ కంపెనీ బ్యాక్‌గ్రౌండ్ చెక్ చేశారా?

ఓఎస్ఎం కోసం సీబీఎస్ఈ జుజువీూ కంపెనీకి టెండర్ ఇవ్వడంపై కాంగ్రెస్ సీనియర్ నేత, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యునికేషన్స్) జైరామ్ రమేశ్ మండిపడ్డారు. "ఈ పరీక్ష నిర్వహణ కోసం కాంట్రాక్ట్ పొందిన జుజువీూ కంపెనీ బ్యాక్‌గ్రౌండ్ చెక్ చేశారా ఈ కంపెనీని గతంలో 'గ్లోబరీనా' అని పిలేచవారని, అది అనేక వివాదాల్లో చిక్కుకుందని సీబీఎస్ఈకి తెలియదా? లేదా మోదీ ప్రభుత్వంలోని రాజకీయ పెద్దల నుంచి ఈ కాంట్రాక్ట్ జుజువీూ కంపెనీకే ఇవ్వాలని ఏమైనా ఒత్తిడి వచ్చిందా? సీబీఎస్ఈ ఈ విషయంలో నిజాలు దాచకుండా వెండర్ల ఎంపిక, నిబంధనల మార్పు, పరీక్షలకు ముందు జరిగిన బోర్డు సమావేశాల వివరాలు అన్నింటినీ బహిరంగపర్చాలి. బురదజల్లే రాజకీయాలు పక్కనపెట్టి, ప్రధానమంత్రి స్వయంగా ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి" అని జైరాం రమేశ్ డిమాండ్ చేశారు.

# దేశంలో నైరుతి రుతుపవనాలు

ఈ ఏడాది దేశంలో కురిసే నైరుతి రుతుపవనాల వర్షపాతం, దీర్ఘకాలిక సగటులో 90 శాతంగానే నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ సీజన్‌లో ఈశాన్య భారతంలో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నప్పటికీ, దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు కానున్నట్లు ×వీణ పేర్కొంది. నైరుతి రుతుపవనాల సీజన్‌కు సంబంధించి ప్రకటించిన రెండో ముందస్తు అంచనాలో ఈ వివరాలను ×వీణ వెల్లడించింది. ఏప్రిల్ 13న విడుదల చేసిన మొదటి అంచనాలో దీర్ఘకాలిక సగటు వర్షపాతం 92 శాతంగా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఇప్పుడు ఆ అంచనాలను మరికాస్త తగ్గించడంతో రాబోయే రోజుల్లో వర్షభావ పరిస్థితులు ఉండే అవకాశం ఉందనే సంకేతాలను ×వీణ పంపింది.

### దీర్ఘకాలిక సగటుగా 90 శాతం వర్షం

వాతావరణ శాఖ డైరెక్టర్? జనరల్? డాక్టర్? మృత్యుంజయ్? మహాపాత్ర విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, "జూన్?–సెప్టెంబర్? రుతుపవన కాలంలో దేశం దీర్ఘకాలిక సగటు(ౡూ) వర్షపాతంలో 90 శాతం వర్షాన్ని అందుకునే అవకాశం ఉంది. దీనికి ఎర్రర్ మార్జిన్ నాలుగు శాతంగా ఉంది" అని తెలిపారు. దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని ఆయన వెల్లడించారు. ప్రాంతీయ అంచనాల ప్రకారం, ఈశాన్య భారతదేశంలో దీర్ఘకాల సగటులో 94 నుంచి 106 శాతం మధ్య సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. అయితే మధ్య భారతదేశం, దక్షిణ ద్వీపకల్ప ప్రాంతాలు, వాయువ్య భారతదేశం,



రుతుపవనాల ప్రధాన సమయంలో ఈ సారి సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. జూన్? నెల అంచనాలను అందిస్తూ, దేశంలోని చాలా ప్రాంతాల్లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా, దీర్ఘకాల సగటులో 92 శాతం కంటే తక్కువగా ఉంటుందని మృత్యుంజయ్? తెలిపారు.

### సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు

మరోవైపు, జూన్? నెలలో చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ అంచనా వేసింది. "మధ్య, వాయువ్య, తూర్పు భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా చాలా వరకు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది" అని మృత్యుంజయ్ అన్నారు. ఉత్తర్?ప్రదేశ్ ?, హర్యానా, పంజాబ్?, బిహార్?, ఒడిశా, ఛత్తీస్?గఢ్?, గుజరాత్?, ఆంధ్రప్రదేశ్?లలో సాధారణం కంటే ఎక్కువగ వడగాలుల వీచే అవకాశం ఉంటుందని వాతావరణ సంస్థ హెచ్చరించింది. మహారాష్ట్ర, తెలంగాణ, తమిళనాడులోని కొన్ని ప్రాంతాలలో కూడా వడగాలుల తీవ్రత పెరిగే అవకాశం ఉంది. సముద్ర పరిస్థితులపై మృత్యుంజయ్ మాట్లాడుతూ, "తటస్థ ఈఎన్?ఎస్?ఓ పరిస్థితులు ఎల్?నినో వైపు మారుతున్నాయని తెలిపారు. జూన్? నాటికి ఎల్??నినో పరిస్థితులు ఏర్పడే అవకాశం 82 శాతంగా ఉందని, జూలై, ఆగస్టు నాటికి 90 శాతానికి పైగా పెరుగుతుందని అన్నారు. రుతుపవన కాలమంతా తటస్థ హిందూ మహాసముద్ర ద్విధ్రువ(ఐఓడీ) పరిస్థితులు కొనసాగుతాయని చెప్పారు.

### మే నెలలో నాలుగు శాతం అధిక వర్షపాతం

ఇదిలా ఉండగా, జాతీయంగా మే నెలలో వర్షపాతం సాధారమం కంటే నాలుగు శాతం అధికంగా నమోదైందని ఐఎండీ తెలిపింది. మే 27 వరకు నమోదైన మొత్తం రుతుపవన వర్షపాతం సాధారణం కంటే ఒక శాతం అధికంగా ఉందని మృత్యుంజయ్? పేర్కొన్నారు. సాధారణంగా రుతుపవనాలు ప్రారంభమయ్యే తేదీ కంటే నాలుగు రోజుల ముందుగానే, మే 16న అండమాన్? నికోబార్? దీవుల్లోకి ప్రవేశించాయని ఆయన తెలిపారు. అప్పటి నుంచి అవి దక్షిణ అరేబియా సముద్రం, లక్షద్వీప్? ప్రాంతాలోకి విస్తరించాయని, వచ్చే వారంలోగా కేరళ, ఈశాన్య రాష్ట్రాల్లోకి ప్రవేశించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఆయన చెప్పారు. అలాగే పశ్చిమ ఆటంకాలు, తూర్పు గాలుల ప్రభావంతో రానున్న మూడు రోజుల్లో వాయువ్య భారతదేశం అంతటా తీవ్రమైన వేడి నుంచి ఉపశమనం లభిస్తుందని, అలాగే పలు ప్రాంతాల్లో ఉరుములు, ఈదురు గాలులు, వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేసింది.

## కేదారనాథ్‌లో వీఐపీ దర్శనాలకు చెక్

పవిత్ర కేదార్‌నాథ్ క్షేత్రంలో ఇకపై వీఐపీ దర్శనాలకు చెక్ పడనుంది. సాధారణ భక్తుల దర్శన విధానం పూర్తిగా మారనుంది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన కేదార్‌నాథ్ ధామ్‌లో రోజురోజుకూ భక్తుల రద్దీ బాగా పెరుగుతోంది. దీనికి తోడు వీఐపీల తాకిడి కూడా ఎక్కువ అవుతోంది. దీనితో ఒక పద్ధతిలో దర్శన ఏర్పాట్లు లేకపోవడంతో సాధారణ భక్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని సరిదిద్దడానికి బద్రీనాథ్– కేదార్?నాథ్ ఆలయ కమిటీ (బీకేటీసీ) ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఒక కొత్త నిబంధనల పత్రాన్ని విడుదల చేసింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం, ఇకపై భక్తులు ఆలయంలో సుగమ దర్శనం (సులువైన దర్శనం) చేసుకోవడానికి రూ.1100 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇకపై కేదారీశ్వరుడి సన్నిధికి వచ్చేవారు మంత్రులైనా, సెక్యూరిటీ గార్డులైనా, సాధారణ భక్తులైనా లేదా ఎంతటి ప్రముఖులైనా సరే, ప్రతి ఒక్కరూ నిబంధనల ప్రకారం కచ్చితంగా ఎంట్రీ స్లిప్ తీసుకోవాల్సి ఉంటుంది.

### భక్తుల సౌకర్యం కోసమే!

'కేదార్‌నాథ్‌లో వాతావరణం చాలా దారుణంగా ఉంటుంది. అయినప్పటికీ నిరంతరం భక్తుల సంఖ్య పెరుగుతోంది. వారు ఈ ప్రతికూల వాతావరణంలో గంటల తరబడి క్యూలైన్లలో వేచి చూడాల్సిన పరిస్థితులు ఉన్నాయి. అందుకే ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని ఈ కీలక నిర్ణయం తీసుకున్నాం' అని ఆలయ కమిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్? సోహన్ సింగ్ రంగద్? తెలిపారు. యాత్ర నిర్వహణ మరింత క్రమబద్ధంగా, సురక్షితంగా, సమయపాలనతో కూడినదిగా మార్చడమే ఈ కొత్త విధానం ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. కొత్త నిబంధనల ప్రకారం, నిర్ణీత ఫీజు చెల్లించిన భక్తులకు ఒక నిర్దిష్ట సమయం లోపలే సుగమ దర్శనం చేసుకునే సదుపాయం కల్పిస్తారు. దీని వల్ల గంటల తరబడి క్యూలైన్లలో నిలబడే ఇబ్బంది తప్పుతుంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, అనారోగ్యంతో ఉన్న యాత్రికులకు ఇది ఎంతో ఊరట కలిగిస్తుంది.

### పూజారుల పరిస్థితి ఏమిటి?

అయితే ఈ కొత్త విధానం అక్కడ ఉన్న పండాలు (పూజారులు), అక్కడున్న ఆశ్రితులపై కూడా ప్రభావం చూపనుంది. ఇదే ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఏళ్ల తరబడి వస్తున్న సంప్రదాయ పద్ధతులకు భిన్నంగా, ఇకపై పూజారుల ద్వారా వచ్చే భక్తులు (ఆశ్రితులు) కూడా కొత్త నిబంధనల ప్రకారం, కచ్చితంగా ఎంట్రీ స్లిప్? తీసుకోవాలని రూల్ పెట్టారు. ఈ చర్యల ద్వారా ఆలయ నిర్వహణపై బీకేటీసీ పూర్తి నియంత్రణ సాధించడానికి ప్రయత్నిస్తోందని స్థానికులు భావిస్తున్నారు. మరోవైపు, ఈ కొత్త నిబంధనల వల్ల అక్కడ చాన్నాళ్లుగా ఉన్న వీఐపీ సంస్కృతికి అడ్డుకట్టపడుతుందని మరికొందరు ఆశిస్తున్నారు. అంటే, ఇకపై ఎవరి రికమండేషన్లు, రికార్డులు అవసరం లేదు. అలాగే ఎవరి ప్రభావాలు, ఒత్తిళ్లు లేకుండా కేవలం ఫీజు చెల్లించి హాయిగా దేవుని దర్శించుకునే అవకాశం లభిస్తుందని వారు అంటున్నారు. ఈ విధంగా ఆలయ కమిటీ తీసుకున్న తాజా నిర్ణయంపై భక్తుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మెరుగైన నిర్వహణ, సురక్షితమైన యాత్ర అనుభవం కోసం ఇది ఒక మంచి ముందడుగు అని కొందరు భక్తులు కొనియాడుతుంటే, భక్తి పేరుతో సాధారణ భక్తులపై అదనపు ఆర్థిక భారం మోపడమేనని మరికొందరు విమర్శిస్తున్నారు. ఈ కొత్త నిబంధనలపై సోషల్ మీడియాలోనూ జోరుగా చర్చలు జరుగుతున్నాయి. కాగా, ప్రస్తుతం కేదార్?నాథ్ ధామ్?లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. మంచుగాలులు వీస్తున్నాయి. అయినప్పటికీ భక్తులు మాత్రం భారీగా వస్తున్నారు. ఈ నేపథ్యంలో బీకేటీసీ ప్రవేశపెట్టిన ఈ కొత్త నిబంధనలు రానున్న రోజుల్లో కేదార్?నాథ్? యాత్ర నిర్వహణ రూపురేఖలనే మార్చివేసే అవకాశం ఉంది.

## 'రిజర్వ్ చేసిన తీర్పులు గరిష్ఠంగా 3నెలల్లోపు వెలువరించాలి'

హైకోర్టుల్లో విచారణలు, తీర్పుల్లో జాప్యంపై సుప్రీం కోర్టు కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. రిజర్వ్ చేసిన తీర్పులు గరిష్ఠంగా 3 నెలల్లోపు వెలువరించాలని ఆదేశించింది. వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన కేసుల్లో నిర్ణయాలు మరింత వేగంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఉద్ఘాటించింది. బెయిల్ దరఖాస్తులకు సంబంధించి కూడా అత్యున్నత న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. బెయిల్ దరఖాస్తులపై విచారణ పూర్తైన రోజే ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించింది. ఒకవేళ తీర్పును రిజర్వ్ చేస్తే, మరుసటి రోజు కచ్చితంగా తీర్పును వెలువరించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని నిర్దేశించింది. ఖైదీల విడుదలకు సంబంధించి పలు నిబంధనలు విధించింది. బెయిల్ లేదా శిక్ష నిలుపుదలకు సంబంధించిన ఉత్తర్వులను వెంటనే సంబంధిత జైలు అధికారులకు పంపాలని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఆ ఉత్తర్వులు అందిన వెంటనే, విచారణలో ఉన్న నిందితులను లేదా దోషులను సాధ్యమైనంత వరకు అదే రోజు లేదా మరుసటి రోజు జైలు నుంచి విడుదల చేయాలని ఆదేశించింది. బెయిల్ ఉత్తర్వుల అమలుపై ట్రయల్ కోర్టు హైకోర్టుకు నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు నిర్దేశించింది. కాగా, తాము జారీ చేసిన ఆదేశాల ఉద్దేశం ఏ ప్రత్యేక న్యాయమూర్తిపైనా, హైకోర్టు తీర్పుపైనా నిందలు వేసేందుకు కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది."ఝార్ఖండ్ హైకోర్టు తీర్పును 10 మంది దోషులపై కేసులను క్రిమినల్ అప్పీళ్ల కోసం రిజర్వ్ చేయడంతో ఈ విచారణ ప్రారంభమైంది. ఇలా మూడేళ్ల వరకు దీనిపై తీర్పులు వెలువడలేదు. దీంతో తీర్పు వెలువరించాలంటూ సుప్రీంకోర్టులో ఒక రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేయగా, వెంటనే వారం రోజుల్లోనే ఝార్ఖండ్ హైకోర్టు 75 తీర్పులను వెలువరించింది. ఈ క్రమంలోనే దీనిని పెద్ద సమస్యగా భావించిన సుప్రీంకోర్టు, తీర్పుల జారీలో న్యాయ జాప్యాన్ని పరిష్కరించడానికి అన్ని హైకోర్టుల పనితీరును క్లుప్తంగా సమీక్షించింది. ఆ తర్వాత, అన్ని హైకోర్టుల నుంచి సమాచారం స్వీకరించింది. దీనికి అన్ని హైకోర్టులు చాలా సహకరించాయి. చివరకు ఈ రోజు జాప్యాన్ని పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేశాయి. అలాగే వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన విషయాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చింది. తీర్పులను రిజర్వ్ చేసిన మూడు నెలల్లోపు వాటిని వెలువరించడానికి హైకోర్టులు ప్రయత్నించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. బెయిల్ విషయాలతో సహా వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన విషయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా హైకోర్టులను ఆదేశించింది. పిటిషన్ దారులు కూడా పారదర్శకతను కోరుకుంటున్న క్రమంలో తీర్పును రిజర్వ్ చేసిన తేదీని తమ వెబ్‌సైట్లలో ప్రదర్శించాలని హైకోర్టులను ఆదేశించింది. తీర్పు, తీర్పు వెలువరించిన తేదీ, తీర్పును అప్‌లోడ్ చేయాలని తెలిపింది. ఈ తీర్పు న్యాయ పంపిణీ వ్యవస్థలో ఎంతగానో దోహదపడుతుందని నేను భావిస్తున్నాను."

### సుప్రీం కోర్టు ఆదేశాలు

వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన అంశాల్లో 3 నెలల కంటే ముందే తీర్పులను ఆశిస్తున్నాం.
బెయిల్ దరఖాస్తులపై అదే రోజు తీర్పులు ప్రకటించడం ఆదర్శనీయమని, ఒక వేళ తీర్పు రిజర్వు చేస్తే మర్నాడే దానిని వెలువరించాలి.
బెయిల్‌పై తీర్పు వెలువడిన రోజునే జైలు అధికారులకు ఆర్డర్లను వెంటనే పంపించాలి.
విచారణలోని ఖైదీలను బెయిల్ లభించిన అదే రోజున, లేకపోతే మరుసటి రోజున విడుదల చేసేయాలి.
ట్రయల్ కోర్టులు నిబంధనలు పాటించిన వెంటనే ఆ విషయాన్ని సంబంధిత రాష్ట్ర హైకోర్టులకు తెలియజేయాలి.
తీర్పులో అమలు చేయాల్సిన భాగాన్ని మాత్రమే ఓపెన్ కోర్టులో వెల్లడించాలి.
ఇక తీర్పునకు గల కారణాలతో సహా పూర్తికాపీని ఏడు రోజుల్లోపు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి.
ఈ మార్గదర్శకాలను అమలు చేయడానికి సంబంధిత హైకోర్టుల వెబ్‌సైట్‌లో ఆయా చీఫ్ జస్టిస్‌ల పర్యవేక్షణలో తగిన మార్పులు చేయాలి.
తీర్పు రిజర్వు చేసిన మూడు నెలల్లో వెలువరించకపోతే, దానిని రిజిస్ట్రార్ జనరల్ సంబంధిత హైకోర్టు చీఫ్ జస్టిస్ ఎదుటకు తీసుకెళ్లాలి. తీర్పు వెలువరించేందుకు చీఫ్ జస్టిస్ మరో రెండువారాల సమయం ఇవ్వొచ్చు. అప్పటి తీర్పు రాకపోతే కేసును మరో బెంచ్‌కు కేటాయించాలి.
వాదనలు ముగిసి తీర్పు తేదీని రిజర్వు చేస్తే, దానిని హైకోర్టు వెబ్‌సైట్‌లో స్పష్టంగా వెల్లడించాలి.
ఆయా హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్స్ ఈ మార్గదర్శకాలను తమ చీఫ్ జస్టిస్‌ల ముందుకు తీసుకెళ్లాలి.
2025లో ఝార్ఖండ్ హైకోర్టు వెలువరించిన తీర్పును వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడంపై వచ్చిన పిటిషన్‌ను విచారించి సుప్రీంకోర్టు ఈ మార్గదర్శకాలు జారీ చేసింది.

# బరపనేడి హరి కుటుంబాన్ని పరామర్శించిన ఉన్నం మారుతి చౌదరి





**కంబదూరు ,మే 29: (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని గుద్దెల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ అభిమాని బరపనేడి ఆంజనేయులు ఇటీవల మృతి చెందగా, బరపనేడి హరి, అనంతపురం జిల్లా పార్లమెంట్ తెలుగు యువత వారి కుటుంబాన్ని మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉన్నం మారుతి చౌదరి, శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడు ఆంజనేయులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ పట్ల ఆంజనేయులు ఎంతో విశ్వాసంతో పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలిచి సహాయ సహకారాలు అందించిన వ్యక్తిగా ఆయన గుర్తుండిపోతారని తెలిపారు. బరపనేడి ఆంజనేయులు మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్న మారుతి చౌదరి, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. కార్యకర్తల కష్టసుఖాల్లో తోడుగా ఉండటం తమ బాధ్యత అని, ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తను ఆదుకోవడం లక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి బలం ఎమ్మెల్యే ఎంజీఆర్







**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్.**పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో క్యాడర్ మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ కార్యకర్తలే పార్టీ బలానికి మూలస్తంభాలు -- ఎమ్మెల్యే ఎంజీఆర్. ఈ రోజు తేది. 29/05/2026.శుక్రవారం పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన క్యాడర్ మీటింగ్‌లో శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలైన బలం అని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేయడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రజలకు చేర్చాలని సూచించారు.ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల కృషి వలననే భవిష్యత్తులో పార్టీకి మంచి ఫలితాలు వస్తాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.అలాగే, నాయకత్వంపై విశ్వాసం ఉంచుకుని సమిష్టిగా ముందుకు సాగితే పార్టీకి విజయాలు ఖాయం అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల మధ్య విశ్వాసాన్ని పెంచే విధంగా వ్యవహరించాలని సూచించారు."ప్రజల మద్దతే పార్టీకి ప్రాణం... కార్యకర్తలే ఆ బలానికి ఆధారం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూన్ 2వ తేదీన విద్యుత్ ఉద్యోగుల సమస్యల పైన విజయవాడ

**ఎంబికె భవన్ నందు జరుగు రౌండ్ టేబుల్ సమావేశాన్ని కార్మిక సంఘాలు పాల్గొని జయప్రదం చేయండి**



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మే 29 (ప్రజా జ్యోతి)** విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు కార్మికలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిఆర్ సి ప్రకటించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నాయబ్ రసూల్, కె.నాగ మల్లయ్య,యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వి.ప్రసాద్, ఎం.నాగరాజు,యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె. శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలియజేశారు. శుక్రవారం బద్వేల్ లోని స్థానిక ఎన్జీవో హోం నందు విద్యుత్ శాఖ ముఖ్యనాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు కాంట్రాక్ట్ కార్మికులకు రెగ్యులర్ చేయకపోవడం అన్యాయమని వారు తెలిపారు. అలాగే పిఆర్ సి ప్రకటించకపోవడం బాధాకరం అన్నారు.విద్యుత్ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న మూడు డిఏ లు(కరువు భత్యం)వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనం రూ.46 వేలు రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.పెండింగ్ లోని ఖాళీ పోస్టులను కాంట్రాక్టు కార్మికుల చేత వెంటనే భర్తీ చేయాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కోటి రూపాయలు ఇన్సూరెన్స్ కల్పించాలని వారు తెలిపారు. ప్రమాదవశాత్తు కాంట్రాక్ట్ కార్మికులకు ప్రమాదం జరిగితే అన్లిమిటెడ్ మెడికల్ సౌకర్యం కల్పించాలని వారు తెలియజేశారు.పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని వారు తెలియజేశారు. బద్వేల్ సబ్ విఆర్ఓ నందు జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్ట్ భర్తీ చేయాలని వారు తెలిపారు. జూనియర్ లైన్మెన్ లకు అసిస్టెంట్ లైన్మెన్లుగా ప్రమోషన్లు కల్పించాలని వారు చెప్పారు. బద్వేల్ సబ్ డివిజన్ నందుగల సబ్ స్టేషన్ లో వర్షాకాలము వర్షపు నీరు వచ్చి చేరుతున్నది దీనిపైన సివిల్ యంత్రాంగం స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వారు తెలిపారు. బద్వేల్ సబ్ డివిజన్ ఆవరణంలో ఖాళీ స్థలం నందు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేయవలసిందిగా వారు తెలియజేశారు.మైదుకూరు డివిజన్ నందు గత 10 నెలల నుంచి ప్రమోషన్లు కల్పించలేదు కార్మికులకు ఆర్థికంగా అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.విద్యుత్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకై స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో జూన్ 2 వ తేదీన విజయవాడలోని యంబికె భవన్ లో రాష్ట్ర వ్యాప్త సదస్సు నిర్వహిస్తున్నారని,ఈ సదస్సుకు రాష్ట్రవ్యాప్తంగా మరియు జిల్లాలోని కార్మిక, ఉద్యోగులు మరియు కార్మిక సంఘాలు కుల సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు చిన్ని కృష్ణ,సుబ్బారావు, బత్తిన శ్రీనివాసులు, అబ్దుల్ వల్లి ,ప్రశాంత్, పిసి కొండయ్య ,నరసింహులు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనేమహిళలకు గుర్తింపు,గౌరవం.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** శ్రీ నారా లోకేష్ మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించడం ఆనందదాయకమన్న పాతపట్నం నియోజకవర్గం మహిళలు మహిళలకు ఆర్థికంగా,రాజకీయంగా సామాజికంగా భరోసా కల్పించినందుకు ధన్యవాదములు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత గ్యాస్ సిలిండర్లు,తల్లికి వందనం అందించడం సంతోషకరం. గతంలో మహిళలకు హాస్తి హక్కు మరియు డ్వాక్రా సంఘాల ఏర్పాటు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరగడం విశేషం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు గారి నుంచి చంద్రబాబు నాయుడు మరియు నేటి నారా లోకేష్ బాబు వరకు మహిళా అభ్యున్నతి కొరకు కట్టుబడి ఉన్నారని ఇందుకు నిదర్శనం మహిళలకు రాజకీయాలలో 33% రిజర్వేషన్ కల్పిస్తున్నామని ప్రకటించడం ఆనందదాయకమని అందుకు కృతజ్ఞతగా ఈరోజు పాతపట్నం నియోజకవర్గంలో మహిళా సోదరీమణులు సంతోషం వ్యక్తం చేస్తూ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే మహిళలకు గుర్తింపు,గౌరవంతో పాటు ఆర్థికంగా,రాజకీయంగా,సామాజికంగా లబ్ధి చేకూరుతుందని సంతోషం వ్యక్తం చేశారు మహిళలకు ఆస్తి హక్కులో వాటా తోపాటు డ్వాక్రా సంఘాల ఏర్పాటు మరియు నేడు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ,తల్లికి వందనం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మహిళా అభ్యున్నతికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి అలాగే యువ నాయకులు,రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ బాబు కి మరియు పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు కి మహిళా సోదరీమణులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## తెలుగు దేశం పార్టీకి రూ.కోటి విరాళం




**బనగానపల్లె :మే=29** ప్రజాజ్యోతి బనగానపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే బీసీ. జనార్దనరెడ్డి మహానాడు-2026 వేదికగా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి తెలుగుదేశం పార్టీకి రూ.1 కోటి విరాళం ప్రకటించారు. పార్టీ బలోపేతానికి తన వంతు సహకారంగా ఈ విరాళాన్ని సీఎం చంద్రబాబు నాయుడు గారికి అందించారు.

## పాతపట్నంలోప్రజాదర్బర్




**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్.**పాతపట్నం శాసనసభ్యులు వారి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా సమస్యలు తెలుసుకొని, వాటిని తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులను ఆదేశించిన స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు .ఈ ప్రజా ధర్బార్ లో,,. 38 వినతి పత్రాలు స్వీకరించారు .రెవెన్యూ, రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి ప్రధాన సమస్యలతో పాటు రేషన్ కార్డులు, పింఛన్లు, ఇల్లు స్థలాలు, గృహ నిర్మాణాలు,వృద్ధులు--వికలాంగులు--వితంతువుల వ్యక్తిగత వినతులు స్వీకరించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి అర్జీపై స్పష్టమైన చర్యలు తీసుకుని, 15 రోజుల్లో పరిష్కార వివరాలు ప్రజలకు తెలియజేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

## స్వాతి నక్షత్రం నాడు విశేస పూజలం దుకున్న శ్రీ యెగానంద స్వామి



**పెద్ద కందుకూరు (నంద్యాల) ప్రజాజ్యోతి :మే=29** 29వ తేదీ శుక్రవారం స్వాతి నక్షత్రం సందర్భంగా పెద్ద కందుకూరు గ్రామంలో వెలిసిన శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో ఉదయం నల్లగట్ల గోపాల్ రెడ్డి శ్రీమతి ప్రమీలమ్మ వారి కుటుంబ సభ్యుల చేత, అభిషేకాలు, విశేష పూలలంకరణ జరిగినది, గోవు పూజ జరిగినది,వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు, పూజ ధాత చేతుల మీదుగా మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ చేశారు,శ్రీరామ దండు భజన సంఘం (పుల్లయ్య ) వారిచే భజన కారిక్రమం జరిగినది జై నరసింహ స్వామి

# ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు
ప్రజల నుండి విశేష స్పందన లభించింది.





**ఆళ్లగడ్డ: (నంద్యాల) ప్రజాజ్యోతి:మే=29** ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, వార్డుల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో సమర్పించగా, ఎమ్మెల్యే ప్రతి అర్జీని పరిశీలిస్తూ సమస్యలపై అధికారులతో చర్చించారు. తాగునీటి సమస్యలు, రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యలు, పింఛన్లు, రెవెన్యూ సమస్యలు, విద్యుత్ మరియు ఇతర ప్రజా అవసరాలపై వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ "ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి సమస్యలకు ఒకే వేదికపై పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం" అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు తమ కృషి కొనసాగుతుందని, ప్రతి సమస్యను బాధ్యతగా తీసుకొని పరిష్కరించే దిశగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి ఇబ్బందులను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ గారు మరియు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

# దొడియం గ్రామంలో ఘనంగా బడి పండుగ

ప్రభుత్వ బడుల్లో చేరాలని గ్రామస్తులకు అవగాహన
ప్రైవేట్ పాఠశాలలకు తీసిపోని ప్రభుత్వ విద్య
-- ఉపాధ్యాయుల హామీ



**ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం దొడియం గ్రామంలో బడి పండుగ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు కలిసి గ్రామమంతా తిరుగుతూ చిన్నారుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన వంటి సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్నాయని వివరించారు. గ్రామంలోని ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని లక్ష్యంగా పెట్టుకుని బడి పండుగ నిర్వహిస్తున్నామని తెలిపారు. చిన్న పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో కాకుండా ప్రభుత్వ బడుల్లో చేర్పిస్తే విద్యతో పాటు మంచి సంస్కారం, సమాన అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలని కోరారు. గ్రామస్తులు కూడా కార్యక్రమానికి మంచి స్పందన చూపించారు. విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను తెలియజేశారు. బడి పండుగ సందర్భంగా గ్రామంలో విద్యాపై చైతన్యం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గాలీ,వాన బీభత్సానికి నష్టపోయిన చేనేత కుటుంబాలను ఆదుకోవాలి

- ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం
జిల్లా కార్యదర్శి వీరనాల.శివ నారాయణ డిమాండ్.




**ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** గురువారం రాత్రి కురిసిన గాలీ వాన బీభత్సానికి సర్వం కోల్పోయిన చేనేత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని వారికి సాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరనాల శివ నారాయణ డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు జమ్మలమడుగు నందు స్థానిక ఎన్జీవో కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ గురువారం రాత్రి జమ్మలమడుగు నియోజకవర్గం నందు కురిసిన భారీ గాలీ వాన కు జమ్మలమడుగు,మైలవరం మండలంలో ప్రజలు అతలాకుతలం అయ్యారు అన్నారు.మొత్తం గాలీ వానకు పెద్ద పెద్ద చెట్లు,విద్యుత్ స్తంభాలు సైతం నేలమట్టం అయ్యాయని అన్నారు.ఇదే తరుణంలో మగ్గం నేసే చేనేత కార్మికుల ఇండ్లు చాలా దెబ్బతిన్నాయని,రేకుల ఇండ్లలో ఉండే వారి ఇంటి పై కప్పులు రేకులు గాలికి లేచిపోయాయని,ఇంట్లో వస్తువులు పూర్తిగా చిద్రం అయ్యాయని అన్నారు.ముఖ్యంగా మగ్గం మీదే బ్రతికే నేతన్నలు వర్షానికి ఇండ్లలో నీరు చేరడంతో మగ్గాలు పూర్తిగా తడిసిపోయాయని మగ్గాలు దెబ్బతిన్నాయని అన్నారు.ఒక్క గాలీ వాన సృష్టించిన బీభత్సానికి చేనేత కార్మికుల బ్రతుకులు అగమ్యగోచరంగా తయారయ్యాయని సాయం కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు.అధికారులు చేనేత కార్మికుల కుటుంబాలను సర్వే నిర్వహించి జరిగిన నష్టాన్ని అణచివేసి సర్వం కోల్పోయిన చేనేత కుటుంబాలను సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకోవాలని,ప్రభుత్వం చేతలకు తక్షణ సహాయం అందించాలని కోరుతున్నామని అన్నారు.సమావేశంలో నాయకులు కొండయ్య,రామయ్య,రమణయ్య పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో నీటి ఘోష అర్ధరాత్రి వరకు పడిగాపులు

నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు




**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో తాగునీటి ఎద్దడి తీవ్ర రూపం దాల్చింది. ఈబీసీ కాలనీ, శివాలయం కాలనీ, దేవినగరం తదితర ప్రాంతాల్లో కులాయి నీటి కోసం ప్రజలు అల్లాడిపోతున్నారు. పగటి పూట నీళ్లు రాకపోవడంతో, అర్ధరాత్రి దాటిన తర్వాత 1, 2, 3, 4 గంటల వరకు నిద్రలు మానేసి వీధుల్లో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానిక మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాస్త కునుకు తీసినా ఆ రోజు నీళ్లు దొరకవని పరిస్థితి , దాహంతో అలమటించాల్సి వస్తోందని వారు కన్నీరుమున్నీరవుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంపై ప్రజాగ్రహం**

:తాగునీటి సమస్యపై స్థానిక ప్రజలు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. సమస్యను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**మాటల్లోనే సమస్య పరిష్కారం క్షేత్రస్థాయిలో శూన్యం**

గొల్లప్రోలు పట్టణంలో తాగునీటి సమస్యే లేదని అధికారులు పైకి గొప్పలు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి దానికి భిన్నంగా ఉంది. ముఖ్యంగా ఈబీసీ కాలనీలో అసలు అధికారుల మాటల్లోని అబద్ధాలను బట్టబయలు చేస్తోంది. కులాయిలే రానప్పుడు నీటి సమస్య లేదని అధికారులు ఎలా చెబుతారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, యుద్ధప్రాతిపదికన ఈబీసీ కాలనీ, శివాలయం కాలనీ, దేవినగరం ప్రాంతాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# ఘనంగా 'మెన్స్ట్రువల్ హెల్త్ మేనేజ్‌మెంట్' అవగాహన కార్యక్రమం

**కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం (ప్రజా జ్యోతి)** పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి 'మెన్స్ట్రువల్ హెల్త్ మేనేజ్‌మెంట్' (ఎం హెచ్ ఎం )అవగాహన కార్యక్రమం శుక్రవారం యు.కొత్తపల్లి మండలంలోని సురక్ష ఫంక్షన్ హాల్‌లో అత్యంత ఘనంగా నిర్వహించబడింది. దీ=హాఔ స్వచ్ఛంద సంస్థ, ఎవిడెన్స్ యాక్షన్ (ఎవిడెన్స్ యాక్షన్ ), గ్రీన్‌కో (గ్రీనుకో ) సంస్థల సహకారంతో ప్రపంచ మెన్స్ట్రువల్ హైజీన్ డే (ఋతుక్రమ పరిశుభ్రత దినోత్సవం) పురస్కరించుకుని ఈ సదస్సును ఏర్పాటు చేశారు.

**అపోహలు వీడి.. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పాడా పీడీ డా. ఎన్.వి. శివరామ్ ప్రసాద్, ఏపిడీ శ్రీమతి వసంత మాధవి, ప్రముఖ గైనకాలజిస్టులు డా. వరలక్ష్మి, డా. ఆశా రమ్య, డా. జ్యోతుల శ్రీనివాస్, సీడీపీఓ శ్రీకళ, రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ డా. రామ్మోహన్, శ్రీమతి నాగమణి తదితరులు బాలికలకు, మహిళలకు పలు సూచనలు చేశారు. సందర్భంగా వైద్య నిపుణులు మాట్లాడుతూ.. సమాజంలో ఋతుక్రమం (నెలసరి) పై ఉన్న అపోహలను వీడాలని పిలుపునిచ్చారు. కిషోరి బాలికలు తమ ఆరోగ్య పరిరక్షణ, ఋతుక్రమ పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పోషకాహార లోపం లేకుండా చూసుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని వైద్యులు అవగాహన కలిపించలు




**పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు, బాలికలు**

ఈ అవగాహన సదస్సులో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి కిషోరి బాలికలు, అంగన్‌వాడీ టీచర్లు, వెలుగు సీసీలు, యాక్టివ్ సభ్యులు, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు, ఏఎన్ఎంలు, మహిళా పోలీస్ సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పీలు (మల్ హాప్స్ ) పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే ఎఫ్‌కే పాలెం, విరవాడ, గోరస, కె. ఇసుకపల్లి, చెందుర్తి/కేఎచ్‌పేట, చిన్న జగ్గంపేట గ్రామాల నుండి టీఓటీ (టోట్ ) శిక్షణ పొందిన సభ్యుల బృందాలు, బాలికలు పాల్గొని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు, సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు, పాత్రికేయులకు పాడా పీడీ డా. ఎన్.వి. శివరామ్ ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# భూపాలపట్నంలో "సాగుకు సమాయత్తం" అవగాహన కార్యక్రమం

-- రైతులకు పలు సూచన చేసిన ఏవో నాగం సుధా మాధురి

**కాకినాడ జిల్లా మే 29(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కిర్లంపూడి మండలం భూపాలపట్నంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "సాగుకు సమాయత్తం" కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏవో నాగం సుధా మాధురి అధ్యక్షత వహించి రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వా--2026 సీజన్‌కు సంబంధించి రైతులు మధ్యకాలిక వరి రకాలనే సాగు చేయాలని సూచించారు.దీర్ఘకాలిక రకాలైన ఎంటీయూ-1318 వంటి విత్తనాలను సాగు చేయవద్దని రైతులకు అవగాహన కల్పించారు.అలాగే ఈ సీజన్ నుంచి రైతులకు అవసరమైన ఎరువులను యాప్ ఆధారిత ద్వారా క్యూ ఆర్ కోడ్ విధానంలో అందజేయనున్నట్లు తెలిపారు.రైతులకు సీజన్ ప్రారంభానికి ముందుగానే రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల నిల్వలు ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఎపీఎఫ్ఆర్ ఫార్మర్ ఐడి ప్రాధాన్యతపై కూడా రైతులకు వివరించారు.ప్రస్తుతం ఉష్ణోగ్రతలు తగ్గి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పంటల రక్షణ కోసం పీఎండీఎస్ కిట్లు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ ఆకుల సురేష్,వీఏఏ మాధురి తదితరులు పాల్గొన్నారు.



# లిప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య....

**మండల విద్యాధికారులు**

**హొళగుందలో ఘనంగా 'బడి పిలుస్తుంది – విద్యా చైతన్య రథం' ర్యాలీ**

**బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని పిలుపు**







**హొళగుంద, మే 29, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల కేంద్రంలో శుక్రవారం "బడి పిలుస్తుంది" కార్యక్రమంలో భాగంగా విద్యా చైతన్య రథం ద్వారా భారీ అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడమే లక్ష్యంగా సాగిన ఈ ర్యాలీ గ్రామంలో విద్యా చైతన్యాన్ని నింపింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు ఎం ఈ ఓ – 1 సుధారాణి , ఎం ఈ ఓ – 1 కబీర్ సాబ్ మాట్లాడుతూ.. 5 సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని తప్పనిసరిగా ఒకటో తరగతిలో చేర్పించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, ప్రైవేట్ మోజు వీడి పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు. అలాగే 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను 6వ తరగతిలో, ఇతర పైతరగతుల విద్యార్థులను ఉన్నత పాఠశాలల్లో చేర్పించి, బడి బయట ఏ ఒక్క చిన్నారి లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం తరఫున ఉచిత విద్యతో పాటు మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలు, షూస్, బ్యాగులు మరియు ఇంగ్లీష్ నేర్చుకోవడానికి డిక్షనరీలను ఉచితంగా అందజేస్తున్నట్లు ఎంఈఓ లు తెలిపారు. చదువుతో పాటు ఆటలు, పాటలు, పోటీలు వంటి సహపాఠ్య కార్యక్రమాలను కూడా పాఠశాలల్లో ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని, విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాభ్యాసం చేస్తున్నారని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారితో పాటు సీఆర్పీలు, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎం వి ఎఫ్ ఫౌండేషన్ ప్రతినిధి బృందం,పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌కు జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక అవార్డు




**రాయచోటి మే 29 ప్రజా జ్యోతి** విద్యా రంగంలో ప్రతిష్టాత్మక స్థానాన్ని సంపాదించుకున్న శ్రీ సాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (అటోనమస్) కళాశాలకు మరో గొప్ప గౌరవం లభించింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కే. పీ. వి సుబ్బయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ విద్యాసంస్థల మధ్య నిర్వహించిన "ఇండియా ఎలైట్ ఎడ్యుకేషన్ ꠸ ఇన్‌స్టిట్యూషనల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ ꠸ కాన్ఫరెన్స్ 2026 -- నేషనల్ ఎడిషన్"కు ఈ కళాశాల ఎంపిక కావడం గర్వకారణం అని తెలియజేశారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును జ్యూరీ సభ్యులైన పద్మశ్రీ అవార్డు గ్రహీత మరియు ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ సి ఆర్ చంద్రశేఖర్ కళాశాల యాజమాన్యానికి బహూకరించారు. కళాశాల యొక్క విద్యా ప్రమాణాలు, పరిపాలనా నైపుణ్యం, విద్యార్థుల ప్లేస్‌మెంట్లు, ఆధునిక మౌలిక సదుపాయాలు మరియు సమగ్ర అభివృద్ధి అంశాలను సమగ్రంగా పరిశీలించి, కళాశాల ప్రొఫైల్‌ను అత్యంత ఆశాజనకంగా ఉందని తెలియజేశారని వివరించారు. ఈ క్రమంలో, "క్వాలిటీ ఎడ్యుకేషన్, ఎక్సలెంట్ అడ్మినిస్ట్రేషన్, ప్లేస్‌మెంట్స్ ꠸ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్" విభాగంలో 2026 సంవత్సరానికి గాను "ఔట్‌స్టాండింగ్ ꠸ ట్రస్టెడ్ ఇంజనీరింగ్ ꠸ టెక్నాలజీ కాలేజ్ ఆఫ్ ది ఇయర్ -- సౌత్ ఇండియా" అవార్డుకు శ్రీ సాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఎంపికైందని వివరించారు. ఈ గౌరవప్రదమైన అవార్డు కళాశాల నిరంతర కృషికి, నాణ్యమైన విద్య అందించాలనే నిబద్ధతకు, విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి చేసిన కృషికి ప్రతిఫలంగా భావించవచ్చని అభిప్రాయపడ్డారు . కళాశాల నిర్వహణ, అధ్యాపక బృందం, సిబ్బంది సమష్టి శ్రమతో ఈ విజయాన్ని సాధించినట్లు యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వెంకట రమణ మాట్లాడుతూ, "ఈ అవార్డు మా సంస్థకు మరింత బాధ్యతను కల్పిస్తుంది. భవిష్యత్తులో ఇంకా ఉన్నత ప్రమాణాలతో విద్య అందిస్తూ, విద్యార్థులను గ్లోబల్ స్థాయిలో ప్రతిభ కనబరచేలా తీర్చిదిద్దుతాము" అని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు వచ్చిన సందర్భంగాకంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. సుబాహన్, మేనేజ్మెంట్ విభాగాధిపతి డా. కె. ఇంతియాజ్, ఏఐఎంఎల్ విభాగాధిపతి డా. ఏ. నరేష్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి వి. ప్రతాప్ రావు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. శ్రావణ్ కుమార్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి బి. సౌజన్య, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఏ. కరుణాకర్, బేసిక్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డా. ఎన్. నాగేంద్ర , అధ్యాపకులు, అధ్యాపకేతరులు హర్షం వ్యక్తం చేశారు.

# ముఖ్యమంత్రి పర్యటన

**క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన ఇన్-ఛార్జ్ ఎస్పీ రాహుల్ మీనా**



**(కాకినాడ జిల్లా)తుని మండలశీ (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్న జూన్ 1వ తేదీన కాకినాడ జిల్లా తుని మండలం చామవరం గ్రామంలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఇన్-ఛార్జ్ ఎస్పీ రాహుల్ మీనా (IPS) భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో విస్తృతంగా సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా సాగేందుకు వీలుగా పోలీస్ యంత్రాంగాన్ని ఆయన అప్రమత్తం చేశారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి కాన్వాయ్ ప్రయాణించే రూట్ మ్యాప్‌ను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. అనంతరం బహిరంగ సభా వేదిక ప్రాంగణం, బారికేడ్ల నిర్మాణం, విఐపిల కేటాయింపులు, హెలిప్యాడ్ పరిసర ప్రాంతాలను నిశితంగా తనిఖీ చేశారు. సీఎం పర్యటన సందర్భంగా ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా వాహనాల డైవర్షన్, పార్కింగ్ పాయింట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా కార్యక్రమంలో కాకినాడ (ఏఆర్) అడిషనల్ ఎస్పీ ఎస్. శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ కేవీవీ సత్యనారాయణ, పెద్దాపురం డీఎస్పీ ఏబీజీ తిలక్, కాకినాడ (ఏఆర్) డీఎస్పీ వీజీ శ్రీహరిరావుతో పాటు రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, సీఐలు, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎండల్లో ఉపాధి కూలీలకు చల్లని అండ..పాపారావు కుటుంబం సేవా స్ఫూర్తి!

**లక్ష్మీపురం పనిప్రదేశంలో మజ్జిగ పంపిణీ**

**సొంత ఖర్చులతో కూలీల దాహార్తి తీర్చిన కుటుంబం**



**ఏటపాక, మే 29 (ప్రజాజ్యోతి):** మండుతున్న ఎండల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు లక్ష్మీపురంలో మానవత్వం పరిమళించింది. ఎండ తీవ్రతతో అలసిపోతున్న శ్రామికులకు చల్లటి మజ్జిగ అందించి దమ్మాల పాపారావు కుటుంబం సేవా భావాన్ని చాటుకుంది..ఏటపాక మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో శుక్రవారం జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద కూలీల కోసం ప్రత్యేకంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధి హామీ కూలీ అయిన దమ్మాల పాపారావు కుటుంబ సభ్యులు తమ సొంత ఖర్చులతో మజ్జిగ తయారు చేయించి పనిప్రదేశానికి తీసుకువచ్చి పంపిణీ చేశారు..తీవ్రమైన ఎండల్లో పనిచేస్తున్న కూలీల దాహార్తి తీర్చడంతో పాటు, ఎండదెబ్బ నుంచి కొంత ఉపశమనం కలిగిందని శ్రామికులు ఆనందం వ్యక్తం చేశారు. తోటి కూలీల ఇబ్బందులను గుర్తించి చేసిన ఈ సేవా కార్యక్రమంపై స్థానికంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. పాపారావు కుటుంబ సభ్యుల సేవా తత్వాన్ని గ్రామ పెద్దలు, స్థానికులు, ఉపాధి కూలీలు అభినందించారు. "ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయి" అని పలువురు పేర్కొన్నారు.

# ప్రజల వద్దకే పాలన నినాదంతో బాపట్లలో ఎమ్మెల్యే ప్రజా దర్బార్



**బాపట్ల మే 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజల సమస్యలకు ప్రత్యక్ష వేదికగా మారిన బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ (పి-4) కార్యాలయంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు నిర్వహించిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన లభించింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు, అభివృద్ధి అవసరాలను ఎమ్మెల్యేకు నేరుగా వివరించారు.అర్జీలు స్వీకరిస్తూనే ప్రతి సమస్యపై వివరాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, సంబంధిత శాఖల అధికారులతో తక్షణమే సమన్వయం చేసి పరిష్కారానికి చర్యలు ప్రారంభించాలని సూచించారు. తాగునీటి సమస్యలు, రోడ్లు, డ్రైనేజీ, పింఛన్లు, గృహాలు, విద్యుత్, ఆరోగ్య సేవలు వంటి పలు అంశాలు ప్రజా దర్బార్‌లో ప్రాధాన్యత పొందాయి.ప్రజల సమస్యలు ఫైళ్లకే పరిమితం కాకుండా వేగంగా పరిష్కార దిశగా సాగాలనే ఉద్దేశంతో ప్రజా దర్బార్‌ను నిరంతర ప్రక్రియగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే తీరు కార్యక్రమానికి వచ్చిన వారిలో ప్రత్యేక విశ్వాసాన్ని కలిగించింది.

# మహానాడు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు



**– ఎమ్మెల్యే బి.వి.జయనాగేశ్వర రెడ్డి**

**ఎమ్మిగనూరు ప్రతినిధి మే 29(ప్రజాజ్యోతి):** పట్టణంలో ఇటీవల నిర్వహించిన మహానాడు కార్యక్రమం విజయవంతం కావడం పట్ల ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తరలివచ్చిన పార్టీ మద్దతుదారులు, కార్య కర్తలు, నాయకులు మరియు మహిళల అంకి తభావాన్ని ఆయన ప్రత్యేకంగా అభినం దించారు. మహానాడు నిర్వహణలో అహ ర్నిశలు శ్రమించిన కార్యకర్తలే పార్టీకి అసలైన బలం అని ఆయన కొనియాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ పూర్తి సిద్ధంగా ఉందని, గ్రామ మరియు వార్డు స్థాయిల్లో కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేసి క్షేత్రస్థా యిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని జయనాగేశ్వర రెడ్డి పిలుపు నిచ్చారు. అలాగే, శాంతిభద్రతల పరిరక్షణ, భద్రత ఏర్పాట్లు మరియు ట్రాఫిక్ నియంత్రణలో సమర్థవంతంగా వ్యవహరిం చిన పోలీసు సిబ్బందికి, జిల్లా యంత్రాంగానికి మరియు సమన్వయం వహించిన ప్రభుత్వ అధికారులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మహానాడులో చర్చించిన తీర్మానాలు గురించి ప్రస్తావిస్తూ, రాబోయే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించాలని పార్టీ నిర్ణయించిందని జయనాగేశ్వర రెడ్డి వెల్లడించారు. మహిళలను కేవలం పథకాల లబ్ధిదారులుగానే కాకుండా, రాజకీయాల్లో క్రియాశీలక నిర్ణయా ధికారులుగా మార్చడమే తమ పార్టీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు, మహిళా సాధికారతపై కీలక చర్చలు జరిగాయని, మహిళల సంక్షేమం, రక్షణ మరియు ఆర్థిక అభివృద్ధికి తమ పార్టీ కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. మహానాడు విజయవంతం కావడంతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధి మరియు సంక్షేమం కోసం మరింత పట్టుదలతో పనిచేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**భూ దస్త్రాల నిర్వహణపై ఆగ్రహం**



**బాపట్ల మే 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత, దస్త్రాల భద్రత అత్యంత కీలకమని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ పేర్కొన్నారు. శుక్రవారం వేమూరు తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆయన పి.జి.ఆర్.ఎస్‌కు సంబంధించిన అర్జీలు, భూ రికార్డులు, ఫైళ్ల నిర్వహణ తీరును పరిశీలించారు. తనిఖీల సమయంలో పలు ఫిర్యాదులకు సంబంధించిన వివరాలను పరిశీలించిన కలెక్టర్, చంపాడు గ్రామానికి చెందిన ఒక భూ వివాద అర్జీపై ప్రత్యేక దృష్టి సారించారు. భూమి రికార్డుల్లో తలెత్తిన వ్యత్యాసాలు, సర్వే నెంబర్ల మార్పులు, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అధికారులను ప్రశ్నించారు. సంబంధిత ఫైళ్లు తక్షణం చూపించలేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజల అర్జీలకు సంబంధించిన రికార్డులు కార్యాలయాల్లో సక్రమంగా భద్రపరచకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. పి.జి.ఆర్.ఎస్ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం పెరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఒకే భూమికి సంబంధించి భిన్న రిజిస్ట్రేషన్లు జరిగిన అంశంపై కూడా జిల్లా స్థాయిలో విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. అవసరమైతే సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ తనిఖీలలో వేమూరు డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్, మండల సర్వేయర్ షేక్ అంజాద్ అలీ, ఇన్‌చార్జి విఆర్వో శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ ఏపీఎస్పీ 3వ బెటాలియన్‌లో పోలీస్ కానిస్టేబుళ్లకు ట్రాఫిక్ రూల్స్,సైబర్ క్రైమ్‌పై అవగాహన

**--హెల్మెట్ ధరించడం తప్పనిసరి**

**అని ట్రాఫిక్--1 సీఐ ఎన్ రమేష్ సూచన**




**కాకినాడ జిల్లా మే 29(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ ఏపీఎస్పీ 3వ బెటాలియన్‌లో శిక్షణ పొందుతున్న పోలీస్ కానిస్టేబుళ్లకు ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ట్రాఫిక్--1 సీఐ ఎన్. రమేష్ ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్, వీడియోల ద్వారా వివిధ అంశాలపై వివరించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై హెచ్చరించారు.అలాగే జీబ్రా క్రాసింగ్ లేని చోట రోడ్డు దాటే విధానం, ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణించరాదని సూచించారు.రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1,50,000 వరకు నగదు రహిత ఉచిత చికిత్స అందుబాటులో ఉందని, ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల్లోపు ఈ సౌకర్యం వర్తిస్తుందని వివరించారు.ఈవ్ టీజింగ్, మహిళల భద్రతపై కూడా అవగాహన కల్పించారు.సైబర్ నేరాల విభాగంలో ఆన్‌లైన్ మోసాలు,ఫేక్ లోన్ యాప్స్, ఆన్‌లైన్ జాబ్ మోసాలు,డిజిటల్ అరెస్టులు వంటి అంశాలను వివరించారు. అత్యవసర సహాయం కోసం 112, 1930, 1972 నంబర్ల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్--1 సిఐ ఎన్ రమేష్‌తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ విభాగ రాష్ట్ర కార్యదర్శిగా రామాంజనేయ యాదవ్ నియామకం



**ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం**
మైలవరం మండలం వద్దిరాల గ్రామానికి చెందిన వెంపలాకు రామాంజనేయ యాదవ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగానికి రాష్ట్ర కార్యదర్శిగా నియమి తులయ్యారు. ఈ మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. గతంలో యాదవ్ జమ్మలమడుగు నియోజకవర్గ బీసీ సెల్ కన్వీనర్ గా పనిచేశారు. జిల్లాలో యాదవ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహించేవారు. 2021 - 2024 మధ్య రామాంజనేయ యాదవ్ సతీమణి వెంపలాకు లీలావతి రాష్ట్ర అర్బన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ గా పని చేశారు. ప్రస్తుతం వీరి కుమార్తె వెంపలాకు మహాలక్ష్మి మైలవరం జడ్పిటిసి సభ్యురాలిగా పనిచేస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి జమ్మలమడుగు ప్రాంతంలో వైఎస్ఆర్సిపిని అంటిపెట్టుకున్న అతి కొద్ది మంది నాయకుల్లో రామాంజనేయ యాదవ్ ఒకరు. పార్టీ కోసం ఆయన చేసిన కృషికి గుర్తింపుగా పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయనను పంచాయతీరాజ్ విభాగానికి రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన నియోజకవర్గ ఇన్చార్జి, శాసనమండలి సభ్యుడు పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డికి, కడప ఎంపీ అవినాష్ రెడ్డికి, పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డికి ఈ సందర్భంగా రామాంజనేయ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్లార్తి గ్రామంలో 'జలధార - జలహారతి' పనులు ప్రారంభం...!





**హోళగుంద, మే 29 (ప్రజా జ్యోతి న్యూస్):-** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో శుక్రవారం 'జలధార - జలహారతి' పనులను ఘనంగా ప్రారంభించారు. ఇరిగేషన్ ఏఈ ఈశ్వర్, టీడీపీ నాయకులు మల్లికార్జున,చిదానంద ఈ పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు గత ఎనిమిది సంవత్సరాలుగా ఎల్లార్తి గ్రామంలోని స్థానిక చెరువు నీరు లేక వెలవెలబోతోందనీ,దీనివల్ల గ్రామస్థులు, రైతులు తీవ్రమైన తాగు, సాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామస్థుల దశాబ్ద కాలపు ఈ ప్రధాన సమస్యను ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి దృష్టికి తీసుకెళ్లగా, ఆమె తక్షణమే స్పందించి.'జలధార - జలహారతి' కార్యక్రమంలో భాగంగా, కొండ ప్రాంతాల నుండి చెరువుకు నీరు వచ్చే సహజ వంకలలో (వాగులలో) ఉన్న అడ్డంకులను తొలగించి, తక్షణమే మరమ్మత్తు పనులను చేపట్టారు. దీనివల్ల రాబోయే వర్షపు నీరంతా వృధా కాకుండా నేరుగా చెరువుకు చేరుకుంటుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లార్తి గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కార్తీక్‌తో పాటు స్థానిక ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తమ గ్రామాన్ని సుభిక్షం చేసేందుకు, చెరువుకు పూర్వవైభవం తెచ్చేందుకు వేగంగా స్పందించిన నాయకులకు, అధికారులకు గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాజధాని ప్రాంత భద్రతపై ఎస్పీ ప్రత్యేక సమీక్ష

**తుళ్లూరు పరిధిలో ఆకస్మిక తనిఖీలు**

**గుంటూరు మే 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజధాని ప్రాంతంలో ఆకస్మికంగా పర్యటించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. మందడం, తుళ్లూరు, కృష్ణాయపాలెం, ఐనవోలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల పనితీరును సమీక్షించి, విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రాత్రి గస్తీ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలు లేదా ప్రజా శాంతికి భంగం కలిగించే ఘటనలు గమనించిన వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రాజధాని ప్రాంతంలో వీవీఐపీ, వీఐపీ పర్యటనలు ఎక్కువగా ఉండే నేపథ్యంలో భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ భవన పనులను పరిశీలించిన ఎస్పీ, నాణ్యతతో పనులు పూర్తి చేయాలని సూచించారు. అలాగే పోలీస్ సిబ్బందికి కేటాయించిన వసతి గృహాలను తనిఖీ చేసి, అక్కడి సౌకర్యాలపై



ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏటీవీ రవికుమార్, డీఎస్పీలు, సీఐలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ ఎమ్మెల్యేకు జనసేన నాయకుల వినతి



**ఆళ్లగడ్డ (నంద్యాల) ప్రజాజ్యోతి:మే=29** ఆళ్లగడ్డ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. రాయలసీమ జనసేన పార్టీ జోన్ కమిటీ మెంబర్ ఎంఎస్ మాబు హుస్సేన్, మిట్టపల్లి హుసేని, కొట్లో బాబు కలిసి ఈ వినతి పత్రాన్ని అందజేశారు. ఆళ్లగడ్డ ముస్లిం షాదీ ఖానా, ఈద్గా మరమ్మత్తులు చేపట్టాలని, ఉయ్యాలవాడ-కొండపల్లె రహదారి నిర్మాణం పూర్తి చేయాలని కోరారు.

## వైభవంగా సుదర్శన హోమం



**అహోబిలం( నంద్యాల) ప్రజాజ్యోతి:మే=29** ఆళ్లగడ్డ మండలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో శుక్రవారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకుడు కిడాంబి వేణుగోపాలం స్వామి ఆధ్వర్యంలో సుదర్శన హోమం, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. సుదర్శన హోమంలో ఏపీ, తెలంగాణ, రాష్ట్రానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున అహోబిలానికి చేరుకొని స్వామివారిని దర్శించుకొని సుదర్శన హోమంలో పాల్గొన్నారు.

# అధికారుల 'వరం'... మెకానిక్ 'శాపం'!

**పొట్లవాయిగూడెంలో తాగేందుకు నీళ్లు లేక ప్రజల విలవిల**

**స్పందించి సామాగ్రి పంపిన అధికారులు.. పట్టించుకోని బోరు మెకానిక్**

**కూనవరం, మే 29 (ప్రజాజ్యోతి):**
అది కూనవరం మండలంలోనే ఒక ముఖ్యమైన గ్రామం.. కానీ గత కొన్ని రోజులుగా అక్కడి ప్రజలు చుక్క నీటి కోసం అల్లాడిపోతున్నారు.గ్రామంలోని ప్రధాన తాగునీటి బోరు బావి మరమ్మతుకు గురికావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు సకాలంలో స్పందించి, బోరు బావి బాగు చేయడానికి కావలసిన సామాగ్రిని, పనిముట్లను గ్రామానికి పంపించారు. అయితే, ఇక్కడే "దేవుడు వరమిచ్చినా.. పూజారి కరుణించలేదు" అన్న చందంగా తయారైంది పొట్లవాయిగూడెం పరిస్థితి.

**మెకానిక్ నిర్లక్ష్యం.. ప్రజలకు నరకం!**
అధికారులు సామాగ్రి పంపించినప్పటికీ, సదరు బోరు మెకానిక్ మాత్రం ఇటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. రోజుల తరబడి గ్రామస్తులు వేడుకుంటున్నా, మెకానిక్ కనికరించకపోవడంపై స్థానికు లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ఎండ తీవ్రతకు తోడు, చేతిలో సామాగ్రి ఉన్నా మెకా నిక్ నిర్లక్ష్యం వల్ల తాగునీరు అందక చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**గ్రామస్తుల డిమాండ్:**
"అధికారులు స్పందించి సామాగ్రి పంపినా.. మెకానిక్ నిర్లక్ష్యం వల్ల మాకు నీటి కష్టాలు తప్పడం లేదు.ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, సదరు మెకానిక్‌పై తగిన చర్యలు తీసుకుని, తక్షణమే బోరు బావికి మరమ్మతులు చేయించి మా తాగునీటి సమస్యను తీర్చాలి."ఈ విషయమై సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి, మొండికేస్తున్న మెకానిక్‌కు ఆదేశాలు జారీ



చేసి, గ్రామానికి తాగునీటి సౌకర్యాన్ని పునరు ద్ధరించాలని పొట్లవాయి గూడెం గ్రామ ప్రజలు బహిరంగంగా డిమాండ్ చేస్తున్నారు.

# రాజకీయాల్లో మహిళా సాధికారతకు ఒక కొత్త అధ్యాయానికి నాంది






**రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో 33% మహిళలకు సీట్లు ప్రకటనపై హర్షం**

**మహిళల రాజకీయ ఎదుగుదలకు తెదేపా ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది**

**ఆలూరు టిడిపి ఇన్‌ఛార్జ్ వైకుంఠం జ్యోతి**

**హోళగుంద,ఆలూరు 29, ప్రజా జ్యోతి న్యూస్ -** మహిళల రాజకీయ ఎదుగుదలకు తెదేపా ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందనీ,తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మహానాడు వేదికపై పార్టీ యువనేత నారా లోకేష్ రాబోయే 2029 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ తరపున మహిళలకు 33% సీట్లు కేటాయిస్తామని ప్రకటించడం రాజకీయాల్లో మహిళా సాధికారతకు ఒక కొత్త అధ్యాయానికి నాంది అని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయానికి మద్దతుగా, కర్నూలులో అత్యంత వైభవంగా జరిగిన కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వైకుంఠం జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ.. "మహిళల రాజకీయ ఎదుగుదలకు, ఆత్మగౌరవానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ నాటి ప్రకటన మరోసారి రుజువు చేసిందనీ,లోకేష్ బాబు తీసుకున్న ఈ సంచలన నిర్ణయం తెలుగు రాజకీయాల్లో మహిళా సాధికారతకు ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది" అని కొనియాడారు. మహిళలకు రాజకీయాల్లో పెద్దపీట వేసే దిశగా సాగుతున్న ఈ అడుగు, ఆలూరు నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళా కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతోందన్నారు.

# ఒకే వేదికపై ప్రజా సమస్యల పరిష్కారం

: ఎమ్మెల్యే అఖిలప్రియ



**ఆళ్లగడ్డ (నంద్యాల) ప్రజాజ్యోతి:మే=29** ఆళ్లగడ్డ: పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమానికి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, జిల్లా కలెక్టర్ రాజ కుమారి గనియా హాజరై ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలు, వార్డుల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో సమర్పించారు. ఎమ్మెల్యే అఖిలప్రియ ప్రతి వినతిని పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి కొరత, రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యలు, పింఛన్లు, రెవెన్యూ అంశాలు, విద్యుత్ సరఫరా వంటి వివిధ సమస్యలపై అధికారులను అప్రమత్తం చేస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అఖిలప్రియ మాట్లాడుతూ, "ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై వారి సమస్యలకు పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు తమ కృషి కొనసాగుతుందని, ప్రతి సమస్యను బాధ్యతగా తీసుకుని పరిష్కరించే దిశగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి ఇబ్బందులను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అఖిలప్రియ వెల్లడించారు.

## డీఎస్సీ అవకతవకలపై బాపట్లలో వైసీపీ విద్యార్థి విభాగం ఆందోళన

సీబీఐ విచారణ చేపట్టాలని డిమాండ్



**బాపట్ల మే 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** డీఎస్సీ నియామకాలలో చోటుచేసుకున్న అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరుతూ బాపట్లలో వైసీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున, బాపట్ల వైసీపీ ఇంచార్జ్, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి నాయకత్వంలో నిర్వహించిన ఈ ర్యాలీ వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి జమ్ములపాలెం ఫ్లైఓవర్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది.నిరసన సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డీఎస్సీ ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం వల్ల వేలాది మంది నిరుద్యోగ యువత తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. అభ్యర్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, జరిగిన అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు యాల్లావుల సోహిత్ యాదవ్, రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి మాచవరపు రవికుమార్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు గోశాల అశోక్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కొక్కిలిగడ్డ చెంచయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, బాపట్ల మండల అధ్యక్షుడు మారుప్రోలు ఏడుకొండలు రెడ్డి, కర్లపాలెం మండల అధ్యక్షుడు ఎల్లావుల ఏడుకొండలు, వికలాంగుల విభాగ జిల్లా అధ్యక్షుడు చల్లా రామయ్య, రాష్ట్ర విద్యార్థి విభాగం జాయింట్ సెక్రటరీ షేక్ పర్వేజ్, చింతల రాజశేఖర్, ప్రశాంత్ రెడ్డి, పేర్లి రిషి వర్మ, అడే చందు తదితరులు పాల్గొన్నారు.

## పినరయి విజయన్ కుటుంబంపై ఈడీ దాడులు ఖండనీయం



: సీహెచ్ గంగయ్య

**బాపట్ల మే 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కుటుంబ సభ్యులు, బంధువుల ఇళ్లపై ఈడీ నిర్వహించిన దాడులను సీపీఎం నాయకుడు సీహెచ్ గంగయ్య తీవ్రంగా ఖండించారు. రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన విమర్శించారు.ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కక్షపూరిత ధోరణితో ఈ దాడులు చేపట్టారని ఆరోపించిన ఆయన, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన కేంద్ర ప్రభుత్వం రాజకీయ వేధింపులకే ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కార్మికులు, రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పక్కనబెట్టి ఈడీ దాడులతో దృష్టి మళ్లించే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. కేంద్ర సంస్థల స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పి.కొండయ్య, శరత్, కోటేశ్వరరావు, భాస్కరరావు, నాగేశ్వరరావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు న్యాయం చేయాలి

: ఐటీడీఏ పీఓకు వినతి



**కూనవరం, మే 29 (ప్రజాజ్యోతి):** కూనవరం మండలం వెంకటాయపాలెం గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐటీడీఏ పీఓ శుభం నోక్వాల్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం స్థానిక ఎంపీటీసీ మడకం నాగరాణి పూర్ణ ఆధ్వర్యంలో గ్రామస్థులు పీఓను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తమ ఆవేదనను పీఓ దృష్టికి తీసుకెళ్లారు. పోలవరం జిల్లా (పూర్వపు అల్లూరి సీతారామరాజు జిల్లా) రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని కూనవరం మండలం వెంకటాయపాలెం గ్రామంలో 2022లో సంభవించిన భారీ వరదల కారణంగా గిరిజన కుటుంబాల ఇళ్లు పూర్తిగా ధ్వంసమై కొట్టుకుపోయాయని వివరించారు. "వరదల్లో సర్వస్వం కోల్పోయిన గిరిజన కుటుంబాలు ప్రస్తుతం రేకుల ఇళ్లను నిర్మించుకుని జీవనం సాగిస్తున్నాయి. ఈ ఇళ్లను తక్షణమే ఆన్‌లైన్ చేసి, ఇంటి పన్ను చెల్లించేందుకు వీలుగా సర్టిఫికెట్లు ఇప్పించి ఆదుకోవాలి."అని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై ఐటీడీఏ పీఓ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు...ఈ వినతిపత్రం అందజేసిన వారిలో ఎంపీటీసీ మడకం నాగరాణి పూర్ణతో పాటు చింతం ముత్తమ్మ, సోడె చంద్రమ్మ, భేతి సుమంత్, దాసరి రమణయ్య, గ్రామ మహిళలు, గిరిజన పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ అవగాహన సదస్సులో ముదునూరి

--ఓటరు జాబితా సవరణలో బీఎల్ఏలు కీలక పాత్ర పోషించాలి

--ముదునూరి మురళీ కృష్ణంరాజు



**పశ్చిమగోదావరి జిల్లా మే 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ఆచంట నియోజకవర్గంలోని తూర్పుపాలెం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఆచంట నియోజకవర్గ ఇంచార్జ్ చదరవాడ శ్రీరంగనాథరాజు సూచనలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద్‌రాజు,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు,నరసాపురం పార్లమెంట్ సమన్వయకర్త గూడూరు ఉమాబాల,నరసాపురం జిల్లా టాస్క్‌ఫోర్స్ హెడ్ యనమల నాగార్జున యాదవ్,ఆచంట నియోజకవర్గ పరిశీలకులు మేడపాటి షర్మిలారెడ్డి,గుంటూరు పెద్దిరాజు, డీవీడీ ప్రసాద్, కామన నాగేశ్వరరావు, పడాల కిషోర్‌రెడ్డి, ఉమాశంకర్‌రాజు, అల్లం భాస్కరరెడ్డి, గౌరీ సుభాషిణి, వాసిరెడ్డి, గుబ్బల వీరబ్రహ్మం, సత్తి వెంకటరెడ్డి, చింతపల్లి గురుప్రసాద్, వేణుమాధవరెడ్డి, పిల్లి నాగన్న, పోతమూడి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో బీఎల్ఏలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.గ్రామ స్థాయిలో ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారి పేర్లు జాబితాలో ఉండేలా చూడాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఎల్లార్తి దర్గాలో ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ప్రత్యేక పూజలు



**హోళగుంద, మే 29, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం హజరత్ షేక్షావలి , హజరత్ షాషావలి దర్గాలను శుక్రవారం ఆలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బుసినే విరుపాక్షి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం దర్గా నిర్వహణ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కు తీర్థప్రసాదాలు అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. దర్గా దర్శనానంతరం, చిప్పగిరి గ్రామ నివాసి గురు వెంకటేశ్వర్లు నిర్వహించిన కందూరు మహోత్సవానికి ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ఆయనకు నిర్వాహకులు, గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ షఫీఉల్ల,వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి,స్థానిక ప్రజాప్రతినిధులు,వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

డ్రగ్స్ వినియోగదారులకు 'రాపిడ్ టెస్టుల'తో చెక్

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.కృష్ణ



**ఎటపాక, మే 29 (ప్రజాజ్యోతి):** ఎటపాక పోలీస్ సర్కిల్ పరిధిలోని ఎటపాక, కూనవరం, వి.ఆర్.పురం మండలాల్లో శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను ఏమాత్రం ఉపేక్షించబోమని ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.కృష్ణ హెచ్చరించారు. నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు సురక్షితమైన సామాజిక వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతున్నట్లు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పూర్తిగా నిషేధించబడిందని ఆయన స్పష్టం చేశారు. పార్కులు, ఖాళీ స్థలాలు, రహదారుల పక్కన, ప్రజా రవాణా ప్రాంతాలు తదితర ప్రాంతాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడితే చట్టపరమైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదన్నారు. ఇటీవల యువతను మత్తు పదార్థాలు తీవ్రంగా ప్రభావితం చేస్తున్న నేపథ్యంలో గంజాయి, ఇతర డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని సీఐ తెలిపారు. క్షేత్రస్థాయిలో అనుమానితులకు 'రాపిడ్ డ్రగ్ స్క్రీనింగ్ టెస్ట్ కిట్'లతో అక్కడికక్కడే పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పరీక్షల్లో పాజిటివ్‌గా తేలితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. మండలాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండాలని సీఐ వి.కృష్ణ సూచించారు.

## హైవే ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు: కలెక్టర్



**ఆళ్లగడ్డ (నంద్యాల)ప్రజాజ్యోతి: మే=29** ఆళ్లగడ్డ పట్టణ పరిసర ప్రాంతాల్లోని జాతీయ రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజ కుమారి ఆదేశించారు. ఆళ్లగడ్డ ఎంపీడీవో కార్యాలయంలో రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ చర్యల సమీక్షలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి ఆమె పాల్గొన్నారు. ప్రమాదాలకు కారణమవుతున్న ప్రాంతాల్లో తక్షణమే రేడియం సైన్‌బోర్డులు, సూచికలు ఏర్పాటు చేయాలన్నారు.

## పీఎం సూర్యఘర్ పనులపై కలెక్టర్ సమీక్ష



**ఆళ్లగడ్డ( నంద్యాల) ప్రజాజ్యోతి:మే=29** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పీఎం సూర్యఘర్ పథకం పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, మీరూా భూమా అఖిల ప్రియ సమీక్షించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమావేశమై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పథకంపై ప్రజల్లో చైతన్యం కల్పించి, సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్, డీఎస్పీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు నియోజకవర్గంలో కాంగ్రెస్ ఇంచార్జి ఉమ్మిడి వెంకట్రావు విస్తృత పర్యటన

**కాకినాడ జిల్లా మే 29 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉమ్మిడి వెంకటరావు శుక్రవారం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో విస్తృత పర్యటన నిర్వహించారు.పార్టీ సంస్థాగత బలోపేతం లక్ష్యంగా గ్రామస్థాయి నాయకులతో ఆయన భేటీ అయ్యారు.ఒమ్మంగి గ్రామంలో ఫెలోషిప్ అధ్యక్షుడు వల్లూరి రత్నంను కలిసి కాంగ్రెస్ పార్టీకి సహకారం అందించాలని కోరారు.శరభవరం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు విశ్వనాధం సత్యనారాయణ,కేశవరపు వెంకటరమణ,సింగిడి లక్ష్మీతో సమావేశమై పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.చింతలూరు గ్రామంలో మైలపిల్లి సత్యనారాయణను కలిసి పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.కొత్తూరు గ్రామంలో గొర్ల చంటి అబ్బాయిని మర్యాదపూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.పోతులూరు గ్రామంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ మోయేటి సూర్యప్రకాశరావు,ఆయన కుమారుడు మోయేటి నారాయణతో భేటీ అయి,గ్రామస్థాయిలో పార్టీ



విస్తరణపై చర్చించారు.ఈ పర్యటనలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రామకుర్తి సూర్యనారాయణ, దొడ్డిపట్ల సుబ్బరాజు,గోపు అబ్బులు,బి శ్యామ్ పాల్గొన్నారు.

# త్రాగునీటి కోసం తిప్పలు వ్యవసాయ మోటర్ లే దిక్కు







**నిరుపయోగంగా ఉన్న రెండు ఓవర్ వాటర్ ట్యాంకు లు, మూడు చేతి పంపు(బోరింగులు),**

**రెండు విద్యుత్ మోటార్లు. 400 గడప 1500 జనాభాకు త్రాగునీటి కష్టాలు.**

**ఎస్సీ కాలనీలు అంటే అధికారులకు, పాలకులకు చిన్న చూపు ఎందుకు.**

**బ్రహ్మంగారిమఠం-ప్రజా జ్యోతి మే 29** కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలోని అధికారులు కార్యలయలకు కూత వేటు దూరంలో ఉన్న నరసన్న పల్లె ఎస్సీ కాలనీ వాసులు త్రాగునీటి కోసం తిప్పలు పడుతున్నారు. తెలుగు గంగ డ్యామ్ లో నీరు సరఫరాలో అంతరాయం ఎందుకు. త్రాగడానికి గుక్కెడు నీరు లేక మహిళలు వ్యవసాయం మోటార్ల దగ్గరికి వెళ్లి నీటి కోసం కష్టాలు పడాల్సి వస్తుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాలనీలో రెండు అతిపెద్ద వాటర్ ట్యాంకులు ఊరికి అలంకార ప్రాయంగా ఉన్నాయి. వాటిని నిర్మించారే తప్ప వాటికి ఎప్పుడూ నీరు నింపింది లేదు.మూడు చేతి పంపు బోర్లతో పాటు మరో రెండు విద్యుత్ మోటర్లు ఉన్నాయని ఇవన్నీ కూడా పని చేయడం లేదు. త్రాగునీటి కోసం అనేక కష్టాలు పడాల్సి వస్తుందని తెలుగంగ పైప్ లైన్ ద్వారా కొంత నీరు వస్తున్నప్పటికీ అవి సరి పడటం లేదని దీనికి కారణం అధిక జనాభా ఉండడంతో అవసరానికి తగినట్లుగా నీరు సరఫరా కావడం లేదు. పైప్‌లైన్లు లేకపోవడం, సరైన మంచినీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు తెలిపారు.చిన్న, పెద్ద అనే తేడా లేకుండా మంచి నీటి కోసం గ్రామ సమీపంలోని వ్యవసాయ మోటార్ల దగ్గరకి బిందెలతో బారులు తీరుతున్నారు. అనేక సార్లు తాగు నీటికోసం అధికారులను, పాలకులను కలసి సమస్యను వివరించిన ప్రయోజనం లేదన్నారు.ఇంటి పన్ను, నీటి పన్నులు వసూలు చేస్తున్న అధికారులు ఈ సమస్య పై ఎందుకు పరిష్కారం చూపడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. పంచాయతీలో త్రాగునీటి సమస్యకు పుష్కలంగా నిధులు ఉన్నప్పటికీ ఈ సమస్యలను నెరవేర్చడంలో అధికారుల నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఇంటికి తాగునీటిని అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జల్ జీవన్ మిషన్, ఇంటింటికీ నీరు వంటి పథకాలను అమలు చేస్తున్నాయి. మరి ఈ పథకాలు అన్నీ కూడా మా ఎస్సీ కాలనీకి వర్తించవా అని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు, పాలకులు వెంటనే స్పందించి మా గ్రామంలో ఉన్న విద్యుత్ మోటార్లను మరమ్మత్తులు చేయించి గ్రామంలో పైప్ లైన్లు వేయించాలని, వాటర్ ట్యాంకుల నీరు నింపేలా చర్యలు చేపట్టాలని కోరారు.

లేకుంటే సోమవారం గ్రామస్తులం కడప జిల్లా కలెక్టర్ కు ఈ సమస్యలపై వినతిపత్రం అందజేస్తామని తెలిపారు.

# పాలకొల్లు నియోజకవర్గంలో టిడిపి మహానాడును విజయవంతం చేశారు

**రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.**

**పాలకొల్లు. ప్రజా జ్యోతి ప్రతినిధి కొట్టి రామం.మే 29.** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పాలకొల్లు నియోజకవర్గంలో జరిగిన 2026 టిడిపి డిజిటల్ మహానాడును టీడీపీ నాయకులు కార్యకర్తలు ఎంతో విజయవంతం చేశారని తాను పోలిట్ బ్యూరో సభ్యుని హోదాలో నెల్లూరు లో మహానాడులో ఉన్నా పాలకొల్లు మహానాడును పరిశీలిస్తూనే ఉన్నానని రాష్ట్ర జల వనరుల శాఖ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో మంత్రివర్యుల కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పాలకొల్లు పట్టణం, పాలకొల్లు మండలం, యలమంచిలి మండలం పోడూరు మండలంలో 8 గ్రామాలలో ఏర్పాటుచేసిన మహానాడు ను సభా ప్రాంగణాలు టిడిపి గ్రామ కమిటీ నాయకులు సాధికార మిత్రలు సేవా మిత్రలతో కార్యకర్తలతో పాలకొల్లు నియోజకవర్గంలో రెండు రోజులు పాటు జరిగిన మహానాడులో 16 వేల మంది పాల్గొన్నారన్నారు. ఇందుకు కృషి చేసిన గ్రామ కమిటీ నాయకులకు బూత్ కన్వీనర్లకు కార్యక్రమాలను పర్యవేక్షించిన సమన్వయ కమిటీ, మండల కమిటీ, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. 2026 మహానాడు రాష్ట్రమంతటా పెద్ద పండగ వాతావరణం లో అత్యంత ఉత్సాహంగా జరిగాయ ని ఈ మహానాడులో తెలుగుదేశం పార్టీకి కార్యకర్తే అధినేత అని మహానాడు. నిరూపించ బడిందన్నారు. చంద్రబాబు ఒకే ఒక పిలుపుతో గ్రామస్థాయిలో రాష్ట్రమంతటా 1875 కస్టర్లలో జరిగిన మహానాడును లో మొదటి రోజు 9 లక్షల మంది పాల్గొనగా రెండవ రోజున 15 లక్షల మంది పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఈ విధంగా మహానాడు జరపటం తెలుగుదేశం పార్టీకే సాధ్యమైందని మంత్రి నిమ్మల అన్నారు. అధికారం కోల్పోయిన గొడ్డలి పార్టీ కుట్ర, కుతంత్రాలు మానడం లేదన్నారు. నాడు వైసిపి పాలన లో ముఖ్యమంత్రి పర్యటనకు వస్తే రోడ్ల ప్రక్కన పచ్చని చెట్లను కొట్టివేసేవారని, వివిధ పోలీస్ సెక్షన్లు అమలుచేసి ప్రజలను భయభ్రాంతులను చేసేవారని అన్నారు. నాడు పరదాల మాటున పాలన జరిగితే నేడు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల



మధ్య పాలన అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్ లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకు వెళుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వ పాలన పట్ల రోజురోజుకీ పెరుగుతున్న జనాదరణను చూసి ఓర్వలేని గొడ్డలి పార్టీ.. అడ్డదారుల్లో అధికారం కోసం నానా గడ్డి కరుస్తోందన్నారు. అధికారం లో ఉండగా అభివృద్ధి పనులు చెయ్యని గొడ్డలి పార్టీ నేడు అభివృద్ధికి అడుగడుగునా అడ్డు తగులుతూ తన రాక్షసత్వాన్ని చాటు కుంటున్నదని తెలిపారు. ప్రతిపక్ష హోదా లభించకపోయినా రప్పా రప్పా అంటూ వేట కొడవలి నుండి గొడ్డలి వరకు చేరి గొడ్డలి పార్టీగా రూపాంతరం చెందిందని మంత్రి నిమ్మల అన్నారు. వైకాపా గొడ్డలి పార్టీ భూతాన్ని శాశ్వతంగా భూస్థాపితం చేసి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యత ప్రజల అందరి పైన ఉందన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో మంచినీటి సరపరాలో పూర్తి శ్రద్ధ తీసుకుంటున్నామని గతంలో వేసవిలో ఒక్క పూట మాత్రమే మంచినీరు ఇచ్చేవారన్నారు. గత వైసీపీ హయాంలో ఏ కాలువలోను మట్టి పూడికలు తీయడం రక్షణ గోడలు కట్టడం రేవులు కట్టడం పుంత రోడ్లు నిర్మాణాలు వంటివి చేపట్టలేదని ఇప్పుడు నియోజకవర్గం లో త్రాగునీటి సమస్యలను సాగు నీటి సమస్యలను అధిగమిస్తూ చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ల సహకారంతో పాలకొల్లు నియోజకవర్గంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. విజ్జేశ్వరం నుండి నరసాపురం వరకూ నేరుగా పైప్ లైన్ ఏర్పాట్లు తో నీటిని అందించటానికి జరుగుతున్న పనులు పూర్తి అయితే రానున్న కాలంలో వేసవిలో మంచినీటి సమస్య ఉండదని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అంగర రామ్మోహన్ రావు మాట్లాడుతూ మహానాడు విజయవంతం తో టిడిపి క్యాడర్లో నూతన ఉత్సాహం నెలకొందన్నారు ర ఇదే స్ఫూర్తితో టిడిపి నాయకులు కార్యకర్తలు ముందుకు సాగుతూ రానున్న స్థానిక ఎన్నికలలో టిడిపిని విజయపథంలో నడిపించాలన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో అనతి కాలంలోనే అభివృద్ధి పథంలో తీసుకు వెళుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు తన పనితీరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసలు పొందుతున్నారన్నారు. ఎ ఎమ్ సి చైర్మన్ కోడి విజయ భాస్కర్, వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు టీడీపీ నియోజకవర్గం నాయకులు సమన్వయ కమిటీ మండల కమిటీ సభ్యులు గండేటి వెంకటేశ్వరరావు పెచ్చెట్టి బాబు మామిడిశెట్టి శ్రీనివాసరావు పాముల రజిని కుమార్ గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు శీలం శ్రీనివాస్ యల్లమిల్లి వెంకట్రావు కర్నెని గౌరునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి అందించిన సేవలను గుర్తించి సీనియర్ తెలుగుదేశం

పార్టీ నాయకుడు నరాజీదయానిధిని ఘనంగా సన్మానించిన తెలుగుదేశం పార్టీ అనంతగిరిమండల కమిటీ.



అనంతగిరి మండలం. మే 29. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. స్వర్గీయ నందమూరి తారక రామారావు బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు పార్టీ కోసంపని చేసిన కార్యకర్తలను గుర్తించి పదవులు ఇవ్వడం.సన్మానాలు సన్మానాలు చేయడం తెలుగుదేశం పార్టీ యొక్క ఆచారం సిద్ధాంతం. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి మండల కేంద్రంలో 27.28.తేదీలలో నిర్వహించిన మహానాడు కార్యక్రమం విజయవంతమై ముగింపు సందర్భంగా అనంతగిరి మండల కమిటీ సీనియర్ నాయకులు పార్టీ స్థాపించిన నుండి నేటి వరకు పార్టీకి అందించిన సేవలనుగుర్తించి ఇద్దరు నాయకులను గురువారం నాడు సన్మానించడం జరిగింది అందులో భాగంగా శుక్రవారం నాడు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు నానాజీ దయానిధి మొదటి నుండి తెలుగుదేశం పార్టీకి అందించిన సేవలను గుర్తించి అనంతగిరి మండల కమిటీ సభ్యులు. నాయకులు ప్రస్తుత పార్టీ అధ్యక్షుడు భీమరాజు. తెలుగుదేశం పార్టీ మండల జనరల్ సెక్రెటరీ భీమవరపు గంగులు. సీనియర్ నాయకులు. శివ. అనంతగిరి మండల మాజీ జెడ్పిటిసి కొట్టాడాఅప్పారావు మండల పార్టీ మాజీ అధ్యక్షురాలు బూర్జలక్ష్మి సీనియర్ నాయకుడు రామానాయుడు. యూత్ అధ్యక్షుడు శ్యామ్ తదితరులు సన్మాన కార్యక్రమం నిర్వహించి సాల్వ వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు దయానిది మాట్లాడుతూ నాయకులను. కార్యకర్తలను పదవుల ద్వారా. సన్మానాల ద్వారా ప్రోత్సహించాలంటే తెలుగుదేశం పార్టీకే చెల్లిందని తన సేవలనుగుర్తించి పార్టీ నాయకులు. కార్యకర్తలు. అభిమానులు కలిసి సన్మానించడం చాలా ఆనందకరమైన విషయంగా పరిగణిస్తూ ప్రజా జ్యోతి దినపత్రిక ద్వారా కృతజ్ఞతలుతెలిపారు.

# విజయవంతమైన మహానాడు కార్యక్రమం

**- ప్రతీ నియోజకవర్గంలో ప్రతీ క్లస్టర్లు పసుపుమయంతో నిండదం సంతోషకరం**

**- విజయవంతం అయినందుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు**

**- రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్,టిడిపి పెనమలూరు నియోజవర్గ అబ్జర్వర్ ఎరుబోతు రమణారావు**



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా డిజిటల్ విధానంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమం అన్ని చోట్ల విజయవంతం అయిందని రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్,టిడిపి పెనమలూరు నియోజవర్గ అబ్జర్వర్ ఎరుబోతు రమణారావు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఒక్క పిలుపు ఇస్తే చాలు ఏ కార్యక్రమం అయినా దిగ్విజయంగా జరుగుతుంది అనడానికి ఇది ఒక నిదర్శనమని తెలిపారు. ఈ మహానాడు కార్యక్రమం ద్వారా ప్రతీ ఒక్క కార్యకర్త లో నూతనోత్సాహం కలిసిందన్నారు. ప్రతీ ఒక్క క్లస్టర్ విభాగం పసుపు మయం తో కళకళలాడిందన్నారు. అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుతో అందరి మోసంతో హైబ్రిడ్ విధానంలో జరిగినప్పటికీ కార్యకర్తల నుండి విశేష స్పందన లభించడం గమనార్హం అన్నారు. గతంలో ఒకచోట జరిగిన మహానాడుకు తెలుగు రాష్ట్రాల నుండి టీడీపీ కుటుంబ సభ్యులు తరలివస్తే నేడు ప్రతీ పల్లె మహానాడుకు వేదికగా మారి ఘన విజయం చేసిందన్నారు. కార్యకర్తలే అధినేత అనే నినాదాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఈ మహానాడు కార్యక్రమం తో నిరూపించారన్నారు. ఇంతటి ఘన విజయం సాధించినందుకు కృషి చేసిన క్లస్టర్లు , కో క్లస్టర్ ఇంచార్జి లకు ,యూనిట్, కో యూనిట్ ఇంచార్జీలకు ,ఏజెంట్లకు , మహిళలకు , అభిమానులకు , ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ 2026 మహానాడు విజయం ప్రతీ ఒక్క కార్యకర్త విజయం అని పేర్కొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేస్తే కేసులు తప్పవు

**.యస్. ఐ సంతోష్ కుమార్**



**చింతూరు మే 29ప్రజాజ్యోతి** బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేస్తే కేసులు తప్పవని చింతూరు ఎస్ఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేయవద్దని చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామమన్నారు . మే నెలలో 28 పెట్టి కేసులు పెట్టామని తెలిపారు .చింతూరు మండలం ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో డ్రోన్ ద్వారా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని,అలాగే ఇకపై ఎవరైనా గంజాయి సేవించడం జరిగితే గంజాయి టెస్ట్ కిట్ తో పరీక్షించడం. జరుగుతుందని,డ్రగ్ టెస్ట్ పాజిటివ్ వచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పితాని.



**పాలకొల్లు/ పోడూరు ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. మే 29.** ఆచంట నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 29మందికి మంజూరయిన 21లక్షల 43 వేల 238 రూపాయల నగదు విలువ గల చెక్కులను ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కొమ్ముచిక్కాల లో తమ కార్యాలయం నందు శుక్రవారం అందజేశారు. ఆచంట నియోజకవర్గం లో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన పేద వర్గాల వారిని ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటున్నదని ఎమ్మెల్యే తెలిపారు. టిడిపి,జనసేన,బిజెపి కూటమి మండల, గ్రామ అధ్యక్షులు ,ముఖ్య నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా ప్రమాణాలు

**- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి**

**- ప్రభుత్వ విద్య బలోపేతానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలి**

**- ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు**





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మెరుగైన విద్య లభిస్తుందని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు అన్నారు. పొందూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాడివలస లో బడి పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలం లో ఎమ్మార్వో వెంకటేష్ రామా నుజుల, మండల విద్యాశాఖ అధికారులు వాగ్దేవి, పట్నాన రాజారావు, డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం విరివిగా బడి పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అడ్మిషన్ కాంపెయిన్ లో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమక్షంలో 6 వ తరగతి లో భాష్యం శ్రీకాకుళం విద్యార్థి మెట్ట ధ్యాన చంద్ భట్లు ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా ప్రమాణాలు , అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు , మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థుల భవిష్యత్ బాగుండాలంటే తల్లిదండ్రులు విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అర్హత కలిగిన ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు. డిజిటల్ తరగతులు , పౌష్టికాహారం ,ఉచిత పథకాల విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ సహాయం వంటి ఎన్నో ప్రయోజనాలు విద్యార్థులకు చేకూరుతాయన్నారు. ఏ ఒక్క విద్యార్థికి నాణ్యమైన విద్య దూరం కాకూడదనే లక్ష్యంతో నేడు బడి పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ప్రభుత్వం అందిస్తున్న అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. .

# పార్టీ పరంగా నిర్వహించు కార్యక్రమాలను వ్యక్తిగత కార్యక్రమాలుగా మలిచి పత్రికా ప్రకటనలు ఇవ్వరాదు.

**వివిధ హోదాలో ఉన్న మండల నాయకులకు**

**మండల పార్టీ అధ్యక్షుడు భీమరాజు సూచన.విజ్ఞప్తి.**



**అనంతగిరి మండలం. మే 29. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం తెలుగుదేశంపార్టీ మండల నాయకులకు. కార్య కర్తలకు పార్టీ అధ్య క్షుడు భీమరాజు ముం దుగా సూచన విజ్ఞప్తి చేశారు. పార్టీ ద్వారా నిర్వహించు కార్య క్రమాలను వ్యక్తిగత కార్యక్రమాలు గా మలచి ఏ ఒక్క నాయకుడు పత్రికా ప్రకటనలు ఇవ్వరాదని పార్టీ నియమ నిబంధనల ప్రకారం అనుసరించాలని.పార్టీ కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు పార్టీ యొక్క ముఖ్య అంశాలను పత్రిక ప్రకటన లు జారీ చేసే అధికారం మండల కమిటీ కి ఉంటుందని వ్యక్తిగతంగా ఎవరికి ఉండదని. ఈ విషయం గమనించాలని అధ్యక్షుడు కోరారు. వ్యక్తిగత ప్రకటన.కార్యక్రమాల వల్ల పార్టీ నియమ నిబంధనలు ఉల్లంఘించే వారువుతారణి గుర్తు చేశారు. మహానాడు కార్యక్రమంలో విషయంలో వ్యక్తిగత పత్రిక ప్రకటనలు ఇచ్చిన నేపథ్యంలో ఇటువంటి ప్రకటనలు తిరిగి పునరుతం కాకుండా జాగ్రత్త వహించాలని అలా కాకుండా సొంత నిర్ణయాలు తీసుకొని ముందుకెళ్తే పార్టీ క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు.

# ప్రతి బడి ఈడు గల పిల్లలను పాఠశాలలో చేర్పించాలి

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నోఖ్వాల్**




**చింతూరు మే 29 ప్రజాజ్యోతి** చింతూరు కార్యాలయంలో శుక్రవారం ప్రాజెక్టు అధికారి శుభం నోఖ్వాల్ ఆధ్వర్యంలో “బడి పిలుస్తుంది” కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడి ఈడు గల పిల్లలను పాఠశాలలో ప్రతి ఒక్కరు చేర్పించాలని కోరారు. కార్యక్రమ ప్రారంభ సందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి, మహనీయ విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణ గారి చిత్రపటానికి పూలమాలలు అర్పించి జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. అనంతరం “బడి పిలుస్తుంది” అవగాహన గీతాన్ని ప్రారంభించి విద్య ప్రాముఖ్యతను తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, బడి ఈడు పిల్లలందరిని తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించాలని, అలాగే చదువు మధ్యలో మానివేసిన విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జూన్ 12 నాటికి 100 శాతం విద్యార్థుల నమోదు పూర్తి చేయాలని సంక్షేమ, విద్యా సహాయకులు, మండల విద్యాశాఖ అధికారులు, సహాయ గిరిజన సంక్షేమ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు సూచించారు. అలాగే, 01-06-2026 నుండి 16-06-2026 వరకు ప్రతిరోజు పాఠశాలల వారీగా విద్యార్థుల నమోదు వివరాలు, ఫోటోలు, వీడియోలను షెడ్యూల్ ప్రకారం ఐ.టి.డి.ఏ. కార్యాలయానికి పంపించాలని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం అధికారులు, ఉపాధ్యాయులు, సంక్షేమ మరియు విద్యా సహాయకులు కలిసి చింతూరు పట్టణంలో “బడి పిలుస్తుంది” అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, సహాయ గిరిజన సంక్షేమ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సంక్షేమ మరియు విద్యా సహాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# పెద్దనాపల్లి చిన్నింపేట బీటీ రోడ్డు పనులు పరిశీలించిన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి





**కాకినాడ జిల్లా మే 29 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా చొరవతో పెద్దనాపల్లి నుండి చిన్నింపేట వరకు చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి.ఈ నిర్మాణ పనులను కాకినాడ జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు,ఏలేశ్వరం మండల ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి స్వయంగా పరిశీలించారు.రోడ్డు పనుల నాణ్యత,నిర్మాణ వేగం,ప్రజలకు కలిగే ప్రయోజనాలపై ఆర్‌డబీ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు మెరుగుపడటంతో ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డబీ అధికారులు,నాయకులు సుంకర సత్య నారాయణ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణపై అవగాహన





**మహిళలకు ఎలాంటి సమస్య వచ్చినా భయపడకుండా పోలీస్ స్టేషన్‌కు రావచ్చు” -- ఎస్పీ విక్రాంత్ పటేల్**

**ఎమ్మిగనూరు ప్రతినిధి మే 29(ప్రజాజ్యోతి):** గోనెగండ్ల మండలంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ ఆధ్వర్యంలో గోనెగండ్లలో మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణ, బాలికల విద్య, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ భార్గవి, గోనెగండ్ల సీఐ చిరంజీవి, ఎస్ఐలు మరియు శక్తి టీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు రక్షణ కల్పించడం పోలీసుల బాధ్యతే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యమని పేర్కొన్నారు. మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణ మరియు సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బాల్య వివాహాలపై మాట్లాడుతూ “బాల్య వివాహాలు చట్ట విరుద్ధం. బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేయరాదు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి. బాలికలు చదువుకుని స్వయం ఆధారితంగా ఎదుగుతారు” అని తెలిపారు.“ ఆడపిల్లలను భారంగా భావించవద్దు. వారిని బాగా చదివిస్తే కుటుంబానికే కాదు, దేశానికి ఆస్తి అవుతారు” అని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. మహిళలపై ఎలాంటి నేరాలు, వేధింపులు జరిగినా భయపడకుండా వెంటనే డయల్ 112 కు కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. సైబర్ మోసాలకు గురైతే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ 24 గంటలు అందుబాటులో ఉంటుందని, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు భరోసా ఇచ్చారు. అనంతరం డీఎస్పీ భార్గవి మేడమ్ మాట్లాడుతూలి ప్రస్తుత సమాజంలో మహిళలు గృహ హింస, వరకట్న వేధింపులు, ఈవ్‌టీజింగ్, సోషల్ మీడియా ద్వారా జరిగే సైబర్ మోసాలు వంటి అనేక వేధింపులను ఎదుర్కొంటున్నారని తెలిపారు.బాల్య వివాహాలపై డీఎస్పీ భార్గవి మేడమ్ మాట్లాడుతూ “బాల్య వివాహం అనేది బాలికల హక్కులకు విఘాతం. చిన్న వయసులో పెళ్లి చేస్తే వారి శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. చదువు ఆగిపోయి, భవిష్యత్తు అంధకారం అవుతుంది. ఆడపిల్లలను కనీసం డిగ్రీ వరకు చదివించాలి. బాల్య వివాహం జరిపే వారిపై, హాజరయ్యే వారిపై కూడా చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తాం. మీ గ్రామంలో ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని తెలిస్తే వెంటనే 1098 లేదా 112 కు సమాచారం ఇవ్వండి” అని పిలుపునిచ్చారు. “మహిళా భద్రత మనందరి భద్రత” అని డీఎస్పీ మేడమ్ పేర్కొన్నారు. మహిళలు ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. అత్యవసర సహాయం కోసం 112, మహిళా హెల్ప్‌లైన్ 181, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930, బాల్య వివాహాల సమాచారం కోసం 1098 నంబర్లకు డయల్ చేయాలని అవగాహన కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్, డీఎస్పీ భార్గవి, గోనెగండ్ల సీఐ చిరంజీవి, ఎస్ఐలు, శక్తి టీం సిబ్బంది, గోనెగండ్ల వీఆర్వో, పంచాయతీరాజ్ సెక్రెటరీ, గ్రామ పెద్దలు, మహిళలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో “ధార్మిక సదస్సు

**గుంతకల్లు మే 29 (ప్రజా జ్యోతి):** శుక్రవారం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గల రామదూత నిలయంలో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో “ధార్మిక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమములో హెచ్ డి పి టి అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు, దేవస్థాన కార్య నిర్వాహణాధికారి మేడేపల్లి విజయరాజు, దేవస్థానం అనువంశీక ధర్మకర్త శ్రీమతి సుగణమ్మ,అనంతపురం జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్, గుంతకల్లు గ్రూపు దేవాలయముల ఈఓ ఎమ్ మల్లి కార్జున, దేవ స్థానం అర్చకులు, వేద పండితులు, అనంత పురం జిల్లా లోని పలు ఆలయము ల అర్చక స్వాములు పాల్గొనుట జరిగినది.



# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి వైభవంగా వడిబియ్యం సమర్పించిన అమరావతి సువర్ణ కుటుంబసభ్యులు







**శుక్రవారం పూజకు తండోపతండాలుగా అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు...........**

**చాగలమరి , మే 29( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల కేంద్రమైన చాగలమర్రిలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు జరిపి ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యములో అమరావతి సువర్ణ వడిబియ్యం సమర్పించారు.ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి రాధాకృష్ణ ఆధ్వర్యములో అమ్మవారికి విశేష పూజలు జరిపి దశధీప హారతులు ఇచ్చారు.ఉభయదారులుగా అమరావతి ప్రకాష్ బాబు ధర్మపత్ని సువర్ణ , వంశీకృష్ణ ధర్మపత్ని నికిత , గురుసాయి ధన్వి , గుండా అశ్వర్ధనారాయణ ధర్మపత్ని హిమబిందు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.మహిళల ఆధ్వర్యములో అమ్మవారి యందు లలిత సహస్రనామ స్తోత్రాలు పటించారు. అమ్మవారి రథాన్ని ఆలయం చుట్టూ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు , కమిటీ సభ్యులు , పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్‌లో రైతులు, కౌలురైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం విడుదల



**రాయచోటి మే 29 ప్రజా జ్యోతి** ఖరీఫ్ సీజన్లో రైతులు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోరుతూ శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి ఏరియా ప్రెస్ క్లబ్ నందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఆదేశాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగమల్ల రంగారెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాయచోటి ఏరియా అధ్యక్షుడు వడ్లపూడి హరినాథ్ నాయుడు, వెంకట్రమణ, వెంకటరామిరెడ్డి, సుబ్బయ్య, వెంకయ్య, రైతులు పాల్గొనడం జరిగింది.రాష్ట్రంలో జూన్ 1వ తేదీ నుండి మిర్చి సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులు, కౌలు రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ ప్రణాళిక, విత్తన ప్రణాళిక, రుణ ప్రణాళిక తేదీలపై స్పష్టత ఇవ్వలేదు. మరోవైపు క్షేత్రస్థాయిలో సాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి, ప్రాజెక్టు కాలువల్లో పూడిక తొలగింపు పనులు జరగకపోవడం, తూటి కాడ, గుర్రపుడెక్క, కాలువలు దెబ్బతినడంవల్ల గట్లు తెగిపోతున్నాయి, పొలాలకు సాగునీరు సక్రమంగా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వందల సంఖ్యలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు మరమ్మత్తులకు నోచుకోక మూలనపడ్డాయి, మొత్తంగా సాగునీటి రంగం అస్తవ్యస్తంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగం ఎదుర్కొంటున్న కింది డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయగలరని కోరున్నాము.

**ప్రధాన డిమాండ్లు:**

1.ఖరీఫ్ సీజన్‌లో రైతులు, కౌలు రైతులకు అవసరమైన విత్తనాలను 90 శాతం రాయితీతో అందించాలి. 2.విత్తనాలు, ఎరువుల ధరలను నియంత్రించాలి. 3.పెట్రోల్, డీజిల్‌ను పన్నులు లేకుండా తక్కువ ధరలకు అందించాలి. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి. 4.పెరిగిన సాగు ఖర్చులకు అనుగుణంగా 'స్కేల్ ఆఫ్ ఫైనాన్స్' పెంచి, ఎటువంటి పూచీకత్తు లేకుండా రూ.5 లక్షల వరకు పంట రుణాలు ఇవ్వాలి. 5.రైతులకు, కౌలు రైతులకు అందించే సబ్సిడీలను రూ.20 వేల నుంచి రూ.50 వేల వరకు పెంచి ఒకే దశలో చెల్లించాలి. 6.అప్పుల బారిన పడిన రైతులు, కౌలు రైతుల పంట రుణాలను ఎకరానికి రూ.2 లక్షల వరకు పూర్తిగా మాఫీ చేయాలి. 7.వ్యవసాయ, ఉద్యాన, బ్యాంక్, మార్కెట్ తదితర పథకాల ప్రయోజనాలు కౌలు రైతులకు కూడా అందేలా చర్యలు తీసుకోవాలి. 8.వ్యవసాయ యంత్ర పరికరాలను పూర్తి సబ్సిడీతో అందించాలి. 9.పెరిగిన విద్యుత్ ఛార్జీలను తగ్గించి, అన్ని పంటలకు గిట్టుబాటు ధర ప్రకటించాలి. 10.ఆక్వా సాగుకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందించాలి. 11.పొగాకు పంటకు నాణ్యత ఆధారంగా క్వింటాకు రూ.45 వేల వరకు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలి. 12.నీటి పారుదల ప్రాజెక్టుల కాలువల నిర్మాణం, గట్లు సరిచేయడం, చెరువుల్లో పూడిక, తూటికాడ, బుర్రపుడెక్క లను తొలగించి కాలువలను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి సాగునీరు సకాలంలో అందించాలి. 13.కౌలు రైతుల గుర్తింపు కార్డుల కోసం జూన్ నెల నుంచే దరఖాస్తులు స్వీకరించి, వారికి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి. 14.మామిడి, జీడి, కోకో పంటలకు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. 15.మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, ఎకరానికి రూ.21 వేల ఆర్థిక సహాయం అందించాలి. 16.వర్షాభావం, తెగుళ్లవల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.5 లక్షల పరిహారం చెల్లించాలి.ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులు, కౌలు రైతుల సమస్యలను పరిష్కరించి వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని కోరడమైనది.ఈ డిమాండ్ల పైన అన్నమయ్య జిల్లా రాయచోటి ఆర్డిఓ కార్యాలయంవద్ద జూన్ ఒకటో తేదీన జరిగే ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని రైతులకు, కౌలు రైతులకు విజ్ఞప్తి చేయడమైనది.

# 'మత్తు' వదిలించి డ్రగ్స్ రహిత జిల్లా గా తీర్చిదిద్దడమే లక్ష్యం






**కలెక్టర్, ఎస్పీ**

**మదనపల్లి, మే 29 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లాలో యువత భవిష్యత్తును బుగ్గిపాలు చేస్తున్న మాదకద్రవ్యాల మహమ్మారిని పూర్తిగా రూపుమాపి, జిల్లాను డ్రగ్స్ రహితంగా మార్చడమే లక్ష్యంగా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో కదలాలని జిల్లా కలెక్టర్ శ్రీ నిశాంత్ కుమార్, ఐ.ఏ.ఎస్., గారు, జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐ.పి.ఎస్. గారు పిలుపునిచ్చారు. శుక్రవారం మదనపల్లి కలెక్టరేట్ కార్యాలయంలోని వీసీ హాల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఎన్-కార్డ్ ( యన్ సి ఓ ఆర్ డి) సమీక్షా సమావేశంలో వారు పాల్గొని, జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణపై తీసుకుంటున్న చర్యలను సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపిఎస్ గారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా గంజాయి నెట్‌వర్క్‌లపై నిరంతర నిఘా ఉంచామని, గతంలో నమోదైన కేసులు, నిందితుల నడవడికలను విశ్లేషిస్తూ ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. యువతను ఈ వ్యసనాల నుంచి కాపాడేందుకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే విక్రేతలపై అత్యంత కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా మదనపల్లి, రాయచోటి పరిధిలో 6 ముమ్మర "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్లు నిర్వహించి, సుమారు 2500 వాహనాలను తనిఖీ చేసి, సరైన పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకున్నామని ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీసు శాఖ మూడు ప్రత్యేక ఆపరేషన్లను అత్యంత కట్టుదిట్టంగా అమలు చేస్తోందని ఎస్పీ గారు వివరించారు. ఇందులో భాగంగా 'ఆపరేషన్ వజ్రప్రహార్' ద్వారా పట్టణాలు, గ్రామాల్లోని అనుమానిత ప్రాంతాలపై ఆకస్మిక దాడులు చేస్తూ ప్రతి వీధిపై నిఘా పెంచామన్నారు. అలాగే విద్యాసంస్థల పరిసరాల్లో మత్తు పదార్థాలు చేరకుండా 'ఆపరేషన్ సేఫ్ జోన్ క్యాంపస్' ద్వారా "కోప్టా" చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామని, విద్యార్థుల్లో చైతన్యం తెస్తున్నామని చెప్పారు. 'ఆపరేషన్ గరుడ' ద్వారా మెడికల్ షాపుల్లో నిషేధిత మందుల విక్రయాలపై ఈగిల్ సెల్ నిరంతరం నిఘా ఉంచిందని ఎస్పీ గారు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ నిశాంత్ కుమార్ ఐఏఎస్ మాట్లాడుతూ.జిల్లా, మండల స్థాయిలోని పీడీ డీఆర్‌డీఏ, మెప్మా, సచివాలయసిబ్బంది,ఏపీఎంఎస్ఎస్, వెలుగు సిబ్బందితో పాటు వీపీఓలు, ఎస్ హెచ్‌ఓలు పూర్తి సమన్వయంతో గ్రామస్థాయి నుంచి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల్లో మరియు విద్యార్థుల్లో చైతన్యం తెచ్చేందుకు పోలీస్ హెల్ప్‌లైన్ నెంబర్ 112 తో పాటు, గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగిల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 పై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. డ్రగ్స్ వినియోగదారులను తక్షణమే గుర్తించేందుకు విద్యాసంస్థల్లో ఆకస్మికంగా యూరిన్ టెస్ట్ కిట్ల వినియోగాన్ని పెంచాలని, పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. 18 సంవత్సరాల లోపు మైనర్లకు లేదా ఇతరులకు నిబంధనలకు విరుద్ధంగా మత్తు పదార్థాలు, నిషేధిత మందులు విక్రయిస్తే సదరు మెడికల్ షాపుల ట్రేడ్ లైసెన్సులను తక్షణమే రద్దు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. పదేపదే మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలకు పాల్పడే పాత నేరస్థులపై పీఐటీ ఎన్డీపీఎస్ ( పిట్ ఎన్ డి పి ఎస్) యాక్ట్ కింద కఠినంగా జైలుకు పంపుతామని ఆదేశించారు.గ్రామస్థాయి నుంచే గంజాయిని పూర్తిగా నిర్మూలించి, అన్నమయ్య జిల్లాను డ్రగ్స్ రహితంగా మార్చడం మన అందరి సామాజిక బాధ్యతని, ప్రజలు కూడా తమ పరిసరాల్లో ఇలాంటి అక్రమ విక్రయాలు గమనిస్తే వెంటనే స్థానిక పోలీసులకు గానీ, 100/112 నెంబర్లకు గానీ లేదా ఈగిల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గానీ సమాచారం అందించి సహకరించాలని కోరారు.ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ ఎం. వెంకటాద్రి , ఎక్సైజ్ ఏఎస్పీ వై. జోగేంద్ర , మదనపల్లి డీఎస్పీ బి. పావని , వివిధ శాఖల అధికారులు మరియు ఈగిల్ సెల్ ప్రతినిధులు పాల్గొన్నారు."గ్రామస్థాయి నుంచే గంజాయి నిర్మూలన -- డ్రగ్స్ రహిత అన్నమయ్యే లక్ష్యం"

## గాలివాన బీభత్సం

**నేలకూలిన విద్యుత్ స్తంభాలు,చెట్లు**





**దువ్వూరు,మే 29 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలో గురువారం రాత్రి కురిసిన గాలి,వర్షానికి విద్యుత్ స్తంభాలు నేలకూలిన మైదుకూరు డిఈ శ్రీకాంత్ తెలిపారు.మూడు రోజులు నుంచి వీచిన అధిక గాలులకు దాదాపు 112 విద్యుత్ స్తంభాలు నేలమట్టం అవడంతో,28 లక్షలు నష్ట వాటిల్లినట్లు అంచనాకు రావటం జరిగింది తెలిపారు.వీటికి సంబంధించి మరమ్మతులు యుద్ధ ప్రాతిపదకన చేయటానికి సన్నాహాలు చేసుకున్నామని,మొదటగా అన్ని గ్రామములలో లైటింగ్,త్రాగు నీరు కొరకు చర్యలు చేపడుతున్నాము. పంట పొలాలలో దెబ్బతిన్న ప్రతి స్తంభాలు అతి త్వరగా మార్పు చేయటానికి చర్యలు తీసుకుంటుమని తెలిపారు.రామాపురం గ్రామంలో మన్యం నరసింహులు ఇంటి గోడ పై చెట్టు విరిగిపడింది.ఈ ఘటనల్లో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.చిన్న సింగన పల్లెలో గ్రామంలో కురిసిన భారీ వర్షంలో పిడుగు పడి, గేదె మృత్యువాత పడింది.చనిపోయిన పశువు విలువ దాదాపు లక్ష రూపాయలు ఉంటుందని బాధితుడు వీరయ్య తెలిపారు.అధికారులు ప్రభుత్వం నుండి సహాయం అందించాలని బాధితుడు కోరుతున్నాడు.

## డ్రై ఫ్రూట్ అలంకారంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారు.......





**చాగలమర్రి , మే 29( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి పట్టణములో శుక్రవారం సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ యల్లంపల్లె లక్ష్మీదేవి ఆధ్వర్యములో అధికమాసం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి డ్రై ఫ్రూట్ అలంకారంలో అమ్మవారు దర్శనం ఇచ్చింది.ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి రాధాకృష్ణ ఆధ్వర్యములో అమ్మవారికి విశేష పూజలు జరిపించారు.ఈ కార్యక్రమంలో మండల సహా కన్వీనర్ బచ్చు సునీత , మహిళా సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర జీవన విధానంతోనే పర్యావరణ పరిరక్షణ




**గుంతకల్లు మే 29 (ప్రజా జ్యోతి):** సుస్థిర జీవన విధానంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని గుంతకల్లు రైల్వే స్టేషన్ అసిస్టెంట్ హెల్త్ ఇన్స్పెక్టర్ అన్నారు. శుక్రవారం గుంతకల్లు రైల్వే స్టేషన్లో పర్యావరణ పరిరక్షణ పట్ల మన కట్టుబాటులో భాగంగా, ఉద్యోగులు మరియు స్థానిక ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ మరియు శారీరక ధృఢత్వాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నడక, సైక్లింగ్, క్రీడలు, యోగా మరియు ఇతర వినోదాత్మక కార్యకలా పాలను ప్రోత్సహించడం ద్వారా శారీరక మరియు మానసిక ఆరోగ్యం మెరుగుప డటమే కాకుండా, ఆరోగ్యకర మైన మరియు పచ్చని జీవనశైలిని అలవాటు చేసుకోవడం ద్వారా మనము ఆరోగ్యంగా జీవించవచ్చునని, కాలుష్య నివారణకు ప్లాస్టిక్ వాడడం తగ్గించి చెట్లను పెంచడం ద్వారా స్వచ్ఛమైన గాలి, పచ్చని ప్రదేశాలు మరియు ఆరోగ్యక రమైన పర్యావరణం మనకు మన భావితరాలకు అందించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైల్వే స్టేషన్లో ప్రయాణికులకు పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ మరియు పచ్చని పరిసరాల సంరక్షణ వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించబడుతోంది. తద్వారా ప్రజారోగ్యం మెరుగుపడటం తో పాటు మరింత సుస్థిర మైన భవిష్యత్తు నిర్మాణానికి దోహదపడుతోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే కాంట్రాక్ట్ హౌస్ కీపింగ్ కార్మికులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యపై ఎంపీడీవో కార్యాలయాన్ని ఖాళీ బిందెలతో ముట్టడించిన మహిళలు







**తాగునీటి సమస్యను పరిష్కరించిన అధికారులు**

**కంబదూరు మే 29:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలోని స్థానిక కోటవీధిలో గల మసీదు వెనకాల కాలనీలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చడంతో మహిళలు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి ధర్నా నిర్వహించారు. కాలనీలో గత 25 రోజులుగా తాగునీటి ఎద్దడి నెలకొనడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సూర్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో నీలావతి, పంచాయతీ సెక్రటరీ మహేష్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించినప్పటికీ మహిళలు దిక్కుతోచని పరిస్థితిలో కార్యాలయాన్ని ముట్టడించారు. ఫిర్యాదు అందిన వెంటనే అధికారులు స్పందించి వాటర్ ట్యాంక్‌కు సంబంధించిన గేట్ వాల్వ్ మరమ్మతులు చేపట్టారు. ఎట్టకేలకు ఆరు గంటల వ్యవధిలోనే కాలనీలో తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. సమస్యను వేగంగా పరిష్కరించి కాలనీకి తాగునీరు అందించిన సిబ్బందికి మహిళలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# వర్షాలు కురుస్తున్నా తగ్గని భానుడి ప్రతాపం



**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. అయితే ఒకవైపు అకాల వర్షాల కారణంగా వడదెబ్బ మరణాలు చాలా వరకు తగ్గడం ఊరట కలిగిస్తోంది. వర్షాలు కురుస్తున్నప్పటికీ, మరోవైపు భానుడి ప్రతాపంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నేడు (శుక్రవారం), శనివారాల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. శుక్రవారం నాడు ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. శనివారం నాడు ఈ జిల్లాలతో పాటు నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లోనూ వడగాలులు తీవ్రంగా వీస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది.తీవ్రమైన ఎండల సమయంలోనే రాష్ట్రంలో వర్ష సూచన ఉంది. శుక్ర, శనివారాల్లో ఉత్తర తెలంగాణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. దీంతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. వచ్చే నెల మూడో తేదీ వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. ఇదే సమయంలో నైరుతి రుతుపవనాల్లో కదలికలు ప్రారంభమయ్యాయని, బంగాళాఖాతంలో ఇవి పైకి కదిలేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని ఎఓఆ వెల్లడించింది.

**46 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు.. వడదెబ్బకు ఏడుగురు మృతి**

గురువారం తెలంగాణ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో ఎండలు దంచికొట్టాయి. బుధవారం వాతావరణం కొంత చల్లగా అయినట్లు అనిపించినా, గురువారం నాటికి పరిస్థితి పూర్తిగా మారిపోయింది. దాదాపు 12 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల సెల్సియస్‌ను దాటేశాయి. అత్యధికంగా మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో 46.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదుకాగా, నిర్మల్, పెద్దపల్లి, వరంగల్, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, సూర్యాపేట జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కాగా, రాష్ట్రంలో పెరిగిన ఈ వడదెబ్బ కారణంగా గురువారం ఒక్కరోజే 7 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ముగ్గురు చనిపోగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నలుగురు వడదెబ్బకు గురై మృతి చెందారు.

**వడగాల్పుల తీవ్రత.. 79 మండలాల్లో హెచ్చరికలు**

ఆంధ్రప్రదేశ్‌లో ఎండల తీవ్రత ఆందోళనకరంగా మారుతోంది. శుక్రవారం నాడు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 79 మండలాల్లో తీవ్రమైన వడగాలులు, మరో 152 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ముఖ్యంగా విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 నుంచి 46 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవుతాయని అధికారులు తెలిపారు. అలాగే శ్రీకాకుళం, విశాఖపట్నం, అనకాపల్లి, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, మార్కాపురం జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 43 నుంచి 45 డిగ్రీల వరకు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

**ద్రోణి ప్రభావంతో పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు**

ప్రస్తుతం జార్ఖండ్ నుంచి ఒడిశా మీదుగా ఉత్తరాంధ్ర వరకు ఒక ద్రోణి విస్తరించి ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో ఎండలతో పాటు అకాల వర్షాలు కూడా కురిసే అవకాశం ఉంది. మే 29 నాడు మార్కాపురం, ప్రకాశం, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. వీటితో పాటు రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లోనూ అక్కడక్కడా తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

# తెలంగాణ వరికి కేంద్రం బ్రేక్
# 25 లక్షల ఎకరాల్లో సాగు తగ్గింపు టార్గెట్



**హైదరాబాద్ :** తెలంగాణ గడ్డపై పారుతున్న జలకళతో వరి సాగు రికార్డులు సృష్టిస్తుంటే.. కేంద్ర ప్రభుత్వం మాత్రం దీనికి కళ్లెం వేసేందుకు సిద్ధమైంది. దేశవ్యాప్తంగా వరి సాగును తగ్గించి, ఆ స్థానంలో నూనెగింజలు, పప్పుధాన్యాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో కేంద్రం భారీ ప్రణాళికను ప్రకటించింది. రాబోయే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 2.5 కోట్ల ఎకరాల్లో వరి సాగును తగ్గించాలని నిర్ణయించగా, అందులో ఏకంగా 10 శాతం అంటే 25 లక్షల ఎకరాలు బాధ్యతను ఒక్క తెలంగాణకే అప్పగించడం ఇప్పుడు రాష్ట్ర వ్యవసాయ రంగంలో కలకలం రేపుతోంది. మూడేళ్లలో తెలంగాణలో వరి సాగు విస్తీర్ణం 16 లక్షల ఎకరాల మేర పెరిగి, ప్రస్తుతం 133 లక్షల ఎకరాలకు చేరుకుంది. ఏటా సుమారు 3 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తోంది. యాంత్రీకరణ పెరగడం, ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఉండటంతో పాటు రేవంత్ ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ. 500 బోనస్ పథకం రైతులకు వరిపై మరింత మక్కువ పెంచింది. ఫలితంగా కేంద్ర గోదాముల్లో ధాన్యం నిల్వలు నిండిపోయి, కొత్త పంటను నిల్వ చేసేందుకు స్థలం లేని పరిస్థితి ఏర్పడింది. ఈ కారణంగానే ప్రతి ఏటా 5 లక్షల ఎకరాల చొప్పున వరిని తగ్గించాలని కేంద్రం మార్గదర్శకాలు జారీ చేసిందిరాష్ట్రంలో ఒకవైపు వరి నిల్వలు పేరుకుపోతుంటే, మరోవైపు పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల కొరత తీవ్రంగా వేధిస్తోంది. మన అవసరాలకు సరిపడా ఇవి ఇక్కడ ఉత్పత్తి కాకపోవడంతో మహారాష్ట్ర, కర్ణాటక వంటి పొరుగు రాష్ట్రాలపై ఆధారపడాల్సి వస్తోంది. అందుకే వరిని తగ్గించి, ఆ భూముల్లో ఆయిల్ పామ్, పప్పుధాన్యాలు , వాణిజ్య పంటలు వేయడం ద్వారా రాష్ట్రం స్వయం సమృద్ధి సాధించవచ్చని కేంద్రం సూచిస్తోంది. దశాబ్దాలుగా వరి సాగుకే అలవాటు పడిన రైతులకు ఇది పెద్ద పరీక్షగా మారనుంది. వరి పంటకు ఉన్న మార్కెటింగ్ సౌకర్యం, నీటి లభ్యత ఇతర పంటలకు ఉంటుందా? అన్నది రైతుల ప్రధాన సందేహం. కేవలం ఆదేశాలతోనే వరి సాగు తగ్గదని, ప్రత్యామ్నాయ పంటలకు గ్యారెంటీ ధర స కొనుగోలు భరోసా కల్పిస్తేనే ఈ లక్ష్యం సాధ్యమవుతుందని వ్యవసాయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. కేంద్రం నిర్దేశించిన ఈ భారీ టార్గెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. వరి తగ్గించి ఇతర పంటల వైపు రైతులను మళ్లించడం వల్ల మార్కెట్‌లో సమతుల్యత వస్తుందని ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రైతులను ఒప్పించడం అంత సులభం కాకపోవచ్చు. ఏదేమైనా, తెలంగాణ వ్యవసాయం ఇప్పుడు వరి నీడ నుంచి బయటకు వచ్చి వాణిజ్య బాట పట్టాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది.

# గొల్లప్రోలులో డిజిటల్ మహానాడు సక్సెస్

**కార్యకర్తలకు, నాయకులకు, గుండ్ర సుబ్బారావు కృతజ్ఞతలు**



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పట్టణంలో ఇటీవల నిర్వహించిన టీడీపీ 'డిజిటల్ మహానాడు' కార్యక్రమం ఘన విజయం సాధించడం పట్ల తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు మరియు మహిళలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా గుండ్ర సుబ్బారావు మాట్లాడుతూ.. మహానాడు కార్యక్రమం కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని కొనియాడారు. వారి అంకితభావం వల్లే ఈ డిజిటల్ మహానాడు ఇంత పెద్ద ఎత్తున సక్సెస్ అయిందని ప్రశంసించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. గ్రామ, వార్డు స్థాయిల్లో కార్యకర్తలందరూ విభేదాలు పక్కన పెట్టి ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని సుబ్బారావు కోరారు.

## జూన్ 5 తరువాతే తెలంగాణకు నైరుతి రుతుపవనాలు

**హైద్రాబాద్ :** ఈసారి నైరుతి రుతుపవనాల ఆగమనం మరింత ఆలస్యం కానుంది. జూన్ 4, 5 తేదీల్లో కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని ఈ మేరకు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల 26న కేరళ తీరాన్ని తాకుతాయని వాతావరణ శాఖ ముందుగా అంచనా వేసినప్పటికీ దానికి భిన్నంగా రుతుపవనాల కదలికలు ఉన్నాయి. గతేడాది మే 24న కేరళ తీరాన్ని తాకిన నైరుతి రుతుపవనాలు అప్పటి అంచనా కంటే 8 రోజులు ముందే ప్రవేశించాయి. 2025లో మే 26న తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి.ఎల్?నినో ప్రభావంతో ఈ ఏడాది వానాకాలం కొంత ఆలస్యంగా ప్రారంభం కానుంది. ప్రస్తుతం వాతావరణ శాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం జూన్ ఐదో తేదీ తర్వాతే తెలంగాణను నైరుతి రుతుపవనాలు తాకుతాయని తెలుస్తోంది. భారతదేశ దక్షిణ ప్రాంతాన్ని ఈ నెల 25న తాకుతాయని వాతావరణ శాఖ తొలుత అంచనా వేసినా ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రుతుపవనాల కదలికల్లో వేగం అధికంగా తగ్గింది.శ్రీలంక వరకు వచ్చి-- ఇప్పటి వరకు హిందూ మహాసముద్రం, బంగాళాఖాతంలో విస్తరిస్తూ వచ్చిన పవనాలు శ్రీలంక సగం వరకు వచ్చి ఆగిపోయాయి. ఈ ఏడాది వానాకాలంలో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని ఇప్పటికే భారత వాతావరణ శాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. సాధారణంగా అయితే మే నెల చివరికల్లా తెలంగాణ రాష్ట్రాన్ని రుతుపవనాలు చేరుకోవాల్సి ఉంది. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో జూన్? 5వ తేదీ నుంచి 10వ తేదీ మధ్య రావొచ్చని అంచనా వేస్తున్నారు. దీంతో జులై, ఆగస్టు, సెప్టెంబరు నెలల వర్షాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

**సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు**

నైరుతి రుతుపవనాల ఆలస్యం అలా ఉండగా జూన్? నెలలో చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ అంచనా వేసింది. మధ్య, వాయువ్య, తూర్పు భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతాయని, కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా చాలా వరకు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ డైరెక్టర్? జనరల్? డాక్టర్? మృత్యుంజయ్ అన్నారు.

## నిమ్స్‌లో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక వైద్య సేవలు

**రూ.50 వేల నుంచి రూ.80 వేల వరకు ఖర్చయ్యే పరీక్ష ఆరోగ్యశ్రీ కింద పేదలకు ఉచితం చేయనున్నారు.**

**హైద్రాబాద్ :** హైదరాబాద్?లోని ఇన్?స్టిట్యూట్? ఆఫ్? మెడికల్? సైన్సెస్? లో అత్యాధునిక వైద్య సేవల విస్తరణ వేగం అందుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. దిల్లీ ఎయిమ్స్? స్థాయిలో నిమ్స్? సేవలు అందించేలా చర్యలు తీసుకుంటోంది. సేవల ఆధునికీకరణతోపాటు పరిశోధనలకు పెద్దపేట వేయనున్నారు. రేవంత్?రెడ్డి సూచనలతో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్? రాజనర్సింహ తరచూ అధికారులతో సమీక్షిస్తూ నిమ్స్?కు ఆధునిక వసతులు కల్పించే దిశగా కృషి చేస్తున్నారు. గత రెండేళ్లలో ప్రభుత్వ బడ్జెట్?, సీఎస్?ఆర్? తదితర వనరుల ద్వారా సమకూరిన నిధుల్లో రూ.150 కోట్లకు పైగా వెచ్చించి ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేశారు.ఆధునిక క్యాన్సర్? చికిత్సలకు నిమ్స్? శ్రీకారం తాజాగా నెక్స్? జనరేషన్? సీక్వెన్సింగ్? (ఎన్?జీఎస్?) సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. కొన్నాళ్ల క్రితమే చేపట్టిన ప్రయోగాత్మక పరీక్షలు ఇప్పుడు విజయవంతమవడంతో శుక్రవారం నుంచి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయి. మొదటి విడతలో వందల మంది రోగుల శాంపిళ్లను ఎన్?జీఎస్? మిషన్?పై విజయవంతంగా పరీక్షించారు. వారందరికీ ఆధునిక క్యాన్సర్? చికిత్సలు అందించనున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ అత్యాధునిక జన్యుపరీక్షను ప్రారంభించడం రాష్ట్రంలో ఇదే తొలిసారి. కార్పొరేట్? ఆసుపత్రుల్లో రూ.50 వేల నుంచి రూ.80 వేల వరకు ఖర్చయ్యే ఈ పరీక్షను ఆరోగ్యశ్రీ కింద పేదలకు ఉచితంగా చేయనున్నారు.అందరికీ ఒకే ఔషధం కాదు ఇంత వరకు ఒకే రకం క్యాన్సర్? సోకిన వారికి ఒకేరకం మెడిసన్? ఉండేది. కానీ అది కొంత మందికి పని చేయకపోవడంతో ఆ వ్యాధి మరింత ఎక్కువ అవుతుంది. దీనికి కారణం రోగుల్లో జన్యులోపం వేర్వేరుగా ఉండటమే. ఉదాహరణకు ఇద్దరు వ్యక్తులకు ఊపిరితిత్తుల క్యాన్సర్? వస్తే వారిలో ఒకరికి ఈజీఎఫ్?ఆర్? జన్యువు మారితే, మరోకరిలో ఏఎల్?కే జన్యువు ఉండే అవకాశం ఉంది. ఈ తేడాను ఎన్?జీఎస్? పరీక్షతో తెలుసుకోవచ్చు. క్యాన్సర్?తో ఏ జన్యువు పాడైంది. ఏ జన్యువు ఎక్కువ మ్యుటేషన్?కు గురై క్యాన్సర్?కు కారణమైందో కచ్చితంగా గుర్తించవచ్చు. ఈ ఔషధంతో ఆ జన్యువుపైనే నేరుగా దాడి చేసే టార్గెటెడ్? థెరపీ, పర్సనలైజ్డ్? మందులను వైద్యులు సిఫార్సు చేయొచ్చు. ముఖ్యంగా స్టేజ్?-4 ఊపిరితిత్తులు, పెద్దపేగు, అండాశయ క్యాన్సర్లు, రొమ్ము, కీమోథెరపీ విఫలమైన వారికి ఎక్కువ ఉపయోగం ఉంటుందని డాక్టర్లు పేర్కొన్నారు.

**నిమ్స్?లో ఉచిత వైద్య పరీక్షలు**

అన్ని ఆశలు వదులుకునే నాలుగో దశ క్యాన్సర్లలో ఉన్న ప్రస్తుతం ఇమ్యునోథెరపీ పెద్దది. శరీరంలోని వ్యాధి నిరోధక టి-కణాలు ప్రేరేపించి క్యాన్సర్?ను నియంత్రించేందుకు ఈ మందులు పనిచేస్తాయి. రూ.లక్షల విలువైన మందులు పనిచేస్తాయో లేదో తెలుసుకోకుండా గుడ్డిగా సిఫార్సు చేస్తే పెషేంట్?కి నష్టం కలగవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్?జీఎస్? పరీక్ష కీలకం. క్యాన్సర్? కాదు నివ్యాధికి చికిత్సేర్ధారణ పరీక్షలు సైతం అత్యంత ఖరీదైనవే. చికిత్సలో భాగంగా ఇచ్చే రకరకాల మందులు శరీరాన్ని పాడుచేస్తోంది. గతంలో మ్యుటేషన్లకు అనుగుణంగా చికిత్స అందిస్తున్నారు. అయితే మ్యూటేషన్ల నిర్ధారణ చేసే పరీక్షలు ఖరీదు వేల రూపాయలు ఉంటుంది. అలాంటిది ఇటీవల ఖరీదైన వైద్య పరీక్షలను తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఉచితంగా నిమ్స్? అందిస్తోంది.



# అయిదుగురు హీరోయిన్లతో సినిమా?

గమ్యం, వేదం, కృష్ణంవందే జగద్గురుమ్, కంచె వంటి గొప్ప సినిమాలను తెరకెక్కించి అభిరుచి గల దర్శకుడిగా కితాబులందుకున్నారు దర్శకుడు క్రిష్ జాగర్లమూడి. సందేశాత్మక కథలకు వాణిజ్యఅంశాలను జోడించి జనరంజక చిత్రాలను అందించడం క్రిష్ ప్రత్యేకత. అయితే.. గత కొన్నేళ్లుగా క్రిష్ కెరీర్ సరైన ట్రాక్‌లో లేదు. ఎన్టీయార్ కథానాయకుడు, మహానాయకుడు, కొండపొలం, ఘాటీ చిత్రాల ఫలితాలు ఆయన కెరీర్‌పై తీవ్రమైన ప్రభావాన్నే చూపాయి. అందుకే.. గత వైభవాన్ని దక్కించుకునేందుకు ఈ సారి పకడ్బందీ వ్యూహంతో ముందుకెళు_తున్నారట క్రిష్.

ఈ సారి కాస్టింగ్‌పై కాకుండా కథపైనే ఎక్కువ శ్రద్ధపెట్టి, ఓ విభిన్నమైన కాన్సెప్ట్‌ని ప్రేక్షకులకు అందించే ప్రయత్నాల్లో ఆయన బిజీగా ఉన్నారట. అయిదుగురు అమ్మాయిల నేపథ్యంతో కూడిన ఓ కథను ఆయన ప్రస్తుతం తెరకెక్కిస్తున్నట్టు తెలిసింది. ఈ అయిదు ప్రధాన భూమికలకు అయిదుగురు యంగ్ హీరోయిన్లను ఎంపిక చేసినట్టు వినికిడి. ఇప్పటికే ఎలాంటి హడావిడి లేకుండా చిత్రీకరణ కూడా మొదలైంది. క్రిష్ గత చిత్రాల మాదిరిగానే ఆలోచింపజేసే కథ, కథనాలతో ఈ సినిమా ఉంటుందట. ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై రాజీవ్‌రెడ్డి, జాగర్లమూడి సాయిబాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



# పెద్ది మేకర్స్ అలర్ట్.. ఆ ఇద్దరిపై పోలీసులకు ఫిర్యాదు..!

రామ్ చరణ్ పెద్ది మేకర్స్ రిలీజ్‌కు ముందు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటికే మూవీ పైరసీ, లీక్ విషయంలో మద్రాస్ హైకోర్ట్‌ను ఆశ్రయించగా.. వీరికి అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సినిమాకు సంబంధించిన సన్నివేశాలు, పాటలు ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేయడం, ప్రసారం చేయడం, కాపీ చేయడాన్ని నిరోధిస్తూ న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. దీంతో ముందస్తు లీక్‌లు కాకుండా చర్యలకు మార్గం సుగమమైంది. తాజాగా పెద్దిపై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలకు దిగింది. ఈ సినిమాపై కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలతో ఇద్దరిపై కేసు నమోదైనట్లు తెలుస్తోంది. గుంటూరు, హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యువకులు కావాలనే నెగెటివ్ ప్రచారం చేస్తున్నట్లు పెద్ది టీమ్ దృష్టికి వచ్చింది. దీంతో పోలీసులకు మేకర్స్ ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు సోషల్ మీడియా కార్యకలాపాలపై పెద్ది మూవీ టీమ్ కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. బుచ్చిబాబు డైరెక్షన్‌లో వస్తోన్న పెద్ది మూవీ జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది.



# ఈ అభిమానం ఇలాగే ఉండాలి

శ్రద్ధాకపూర్ కొత్త రికార్డును నమోదు చేసింది. మే 2026 లెక్కల ప్రకారం ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధిక ఫాలోవర్లు కలిగిన కథానాయికగా ఆమె అవతరించింది. తాజాగా బయటకొచ్చిన అత్యధిక ఫాలోవర్లు కలిగిన టాప్ హీరోయిన్ల అధికారిక ఇన్‌స్టా జాబితాలో, మిగతా స్టార్ హీరోయిన్లందరినీ వెనక్కి నెట్టి, ఏకంగా 93 మిలియన్లు అనగా, 9కోట్ల 3లక్షల ఫాలోవర్లతో టాప్‌లో నిలిచింది శ్రద్ధాకపూర్. ఈ పోటీలో శ్రద్ధాకు.. ప్రియాంక చోప్రా గట్టి పోటీనే ఇచ్చింది. 92 మిలియన్ల ఫాలోవర్లతో ఆమె రెండో స్థానంలో నిలవడం విశేషం. ఈ విజయంపై ఇన్‌స్టా ద్వారా శ్రద్ధా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. 'మీ అభిమానమే నాకు కొండంత బలం. ఈ అభిమానం కలకాలం ఇలాగే ఉండాలి' అని పేర్కొన్నది. ఎప్పటికప్పుడు మారే ఈ నంబర్ల రేస్‌లో ఈసారి మాత్రం శ్రద్ధా కపూర్ నంబర్‌వన్ అనిపించుకుంది. వచ్చే ఏడాది ఈ స్థానంలో మరో హీరోయిన్ ఉండొచ్చు.



# విజయ్ దేవరకొండ బాలీవుడ్ చిత్రం?

పాన్ ఇండియా సినిమాల ద్వారా దేశవ్యాప్తంగా ప్రేక్షకులకు సుపరిచితుడయ్యారు అగ్రహీరో విజయ్ దేవరకొండ. తాజా సమాచారం ప్రకారం ఆయన తొలి హిందీ స్ట్రెయిట్ చిత్రానికి సన్నాహాలు జరుగుతున్నట్లు తెలిసింది. వైవిధ్య చిత్రాల దర్శకుడు విక్రమ్ కె కుమార్ డైరెక్షన్‌లో విజయ్ దేవరకొండ ఓ చిత్రాన్ని చేయబోతున్నారని గతకొంతకాలంగా వార్తలొస్తున్నాయి. యూవీ క్రియేషన్స్ ఈ సినిమా నిర్మాణం చేపట్టనుందని ప్రచారం జరిగింది. తాజా పరిణామాల నేపథ్యంలో ఈ చిత్రాన్ని బాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ తెరకెక్కించనుందని సమాచారం. ఇటీవల ముంబయిలోని ఆ సినిమా ఆఫీసులో విజయ్ దేవరకొండ, విక్రమ్ కె కుమార్ ఇద్దరూ కనిపించడంతో ఈ వార్తలకు మరింతగా బలం చేకూరినట్లయింది. ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ జరుగుతున్నదని, ఓ యూనివర్సల్ కాన్సెప్ట్‌తో దర్శకుడు విక్రమ్ కె కుమార్ ఈ చిత్రాన్ని రూపొందించబోతున్నారని సమాచారం. అయితే ఈ విషయంలో స్పష్టత రావాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. ప్రస్తుతం విజయ్ దేవరకొండ 'రణబాలి' 'రౌడీ జనార్ధన' చిత్రాల షూటింగ్స్‌లో బిజీగా ఉన్నారు. ఈ ఏడాదిలోనే ఇవి ప్రేక్షకుల ముందుకురానున్నాయి.

# ఈ ప్రేమకథ 'రోమాంచకం'





అర్జున్ రెడ్డి, కబీర్‌సింగ్, యానిమల్ వంటి పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్స్‌ను అందించిన నిర్మాణ సంస్థ భద్రకాళీ పిక్చర్స్ తెరకెక్కిస్తున్న తాజా తెలుగు చిత్రానికి 'రోమాంచకం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అగ్ర దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సమర్పకుడిగా వ్యవహరిస్తున్న ఈ చిత్రాన్ని ఆయన సోదరుడు ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. సుమంత్ ప్రభాస్, అనంతిక సనీల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ సినిమా ద్వారా వేణుగోపాల్ రెడ్డి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. శు క్రవారం ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను విడుదల చేశారు. యూత్‌ఫుల్ అండ్ పొయెటిక్ ఫీల్‌తో పోస్టర్ ఆకట్టుకునేలా ఉంది. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ అనే ట్యాగ్‌లైన్ కథపై ఆసక్తినిరేకెత్తిస్తున్నది. నవ్యత కలబోసిన ప్రేమకథా చిత్రమిదని, త్వరలో మరిన్ని అప్‌డేట్స్ అందిస్తామని మేకర్స్ తెలిపారు. ఉపేంద్ర లిమయె, వెంకటేష్ కాకుమాను, నరేంద్ర రవి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: వాసుకి వైభవ్, సమర్పణ: సందీప్‌రెడ్డి వంగా, నిర్మాత: ప్రణయ్ రెడ్డి వంగా, రచన-దర్శకత్వం: వేణుగోపాల్ రెడ్డి.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,